
**విలేకరులు కావలెను**
'వజ్రభారతి' తెలుగు దినపత్రిక లో
ఆంధ్ర ప్రదేశ్ మరియు
తెలంగాణ రాష్ట్రాలలో
అన్ని జిల్లాలకు, మండలాలకు
నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు,
మండల విలేకరులు కావలెను.
98498 39560

Cell : 98498 39560
RNI.No : APTEL/2021/80994
Dare to Write... Dare to fight
# వజ్రభారతి
vajrabharathi@gmail.com
ఎడిటర్ :
పమ్మి ఏడుకొండలు
సామాజిక, రాజకీయ జాతీయ తెలుగు దినపత్రిక




సంపుటి : 5 సంచిక : 109 ఎడిటర్ : పి.ఏడుకొండలు వెల : 2 రూపాయిలు తేదీ: ఆదివారం 19-4-2026 పేజీలు : 10 E-mail:vajrabharathi@gmail.com

# మహిళా బిల్లును అడ్డుకోవడం భ్రూణహత్యే

- విపక్షాలపై ప్రధాని మోదీ తీవ్ర ఆగ్రహం
- నిన్న లోక్ సభలో వీగిపోయిన రాజ్యాంగ సవరణ బిల్లు
- మహిళా రిజర్వేషన్లకు చుక్కెదురు నేడు జాతిని ఉద్దేశించి ప్రసంగించిన ప్రధాని మోదీ
- ఈ పాపంలో కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ, ఎస్పీ ప్రధాన దోషులని తీవ్ర విమర్శ
- దేశానికి మేలు చేసే ప్రతి సంస్కరణను కాంగ్రెస్ అడ్డుకుంటుందని ఆరోపణ
- సంఖ్యాబలం తక్కువగా ఉన్నా మహిళా రిజర్వేషన్ కోసం పోరాటం ఆపబోమని స్పష్టీకరణ
- విపక్షాలకు మహిళలు ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని వ్యాఖ్య



భారత రాజకీయాల్లో మహిళలకు చారిత్రక సాధికారత కల్పించేందుకు ఉద్దేశించిన 'నారీ శక్తి వందన్' సవరణను కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు "గర్భంలోనే చంపేశాయని" ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. లోక్‌సభలో ఈ బిల్లు వీగిపోవడంపై శనివారం సాయంత్రం జాతిని ఉద్దేశించి ప్రసంగించిన ఆయన, ఇది కేవలం బిల్లు ఓటమి కాదని, భారత మహిళల ఆకాంక్షలపై జరిగిన దాడిగా అభివర్ణించారు. ఈ చారిత్రక తప్పిదంలో కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ, డీఎంకే పక్షాలదే ప్రధాన పాపమని నేరుగా ఆరోపించారు.

- మిగతా 2వ పేజీలో

## నీచ రాజకీయాల కోసం కాంగ్రెస్, డీఎంకే రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్నాయి

- మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్న మోదీ
- దురదృష్టవశాత్తు ఫలితం లేకుండా పోయిందని వ్యాఖ్య
- సాధారణ కుటుంబాల సోదరీమణులు పార్లమెంటుకు రావాలని కోరుకున్నానని వ్యాఖ్య

2లో

## ఇరాన్ మమ్మల్ని బ్లాక్‌మెయిల్ చేయలేదు

- హర్మూజ్‌ను మూసివేయడం ద్వారా ఇరాన్ తమపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేస్తోందన్న ట్రంప్
- టెహ్రాన్ దశాబ్దాలుగా ఇలాగే వ్యవహరిస్తోందన్న ట్రంప్
- ఇరుపక్షాల మధ్య చర్చలు కొనసాగుతున్నాయన్న ట్రంప్



2లో



## తెలంగాణలో మండుతున్న ఎండలు..

- కొమురంభీమ్ జిల్లాలో 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత
- ఉదయం నుంచే బయటకు రాలేని పరిస్థితులు
- నిజామాబాద్ జిల్లాలో 44.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
- అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని వాతావరణ శాఖ సూచన

2లో

# ముసుగు రాజకీయాలు వద్దు..

## మహిళా రిజర్వేషన్లు వెంటనే అమలు చేయండి

- మహిళా రిజర్వేషన్లపై కేంద్రంపై రేవంత్ రెడ్డి విమర్శలు
- బిల్లు వీగిపోవడం చిత్తశుద్ధి లోపమా?
- డిలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం?
- తక్షణ అమలు కోసం కాంగ్రెస్ సవాల్



మహిళా రిజర్వేషన్ల అంశంపై కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్రంగా తూర్పారబట్టారు. ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ల బిల్లు

- మిగతా 2వ పేజీలో



# ఇక్కడ ఉన్నది 1995 సీఎం

- గొడ్డలి పార్టీ ఆగడాలు సాగనివ్వను: సీఎం చంద్రబాబు
- మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ అడ్డుకుందన్న సీఎం
- 33% రిజర్వేషన్లు అమలయ్యే వరకు పోరాడతామని స్పష్టీకరణ
- గొడ్డలి పార్టీకి కూల్చడం, నరకడమే తెలుసని విమర్శ
- జూన్ నాటికి పట్టణాల్లో 100 శాతం చెత్త తొలగింపు లక్ష్యం
- నిడదవోలు నియోజకవర్గానికి పలు అభివృద్ధి హామీలు

రాష్ట్రంలో గొడ్డలి పార్టీ ఆగడాలను ఎంతమాత్రం సహించేది లేదని, ఇక్కడ ఉన్నది 1995 నాటి ముఖ్యమంత్రి అని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో హెచ్చరించారు. గొడ్డలి పార్టీకి తెలిసిందల్లా విధ్వంసం, కూల్చడం, నరకడమేనని, వారి ఆటలు సాగనివ్వబోమని స్పష్టం చేశారు. తూర్పుగోదావరి జిల్లా

- మిగతా 2వ పేజీలో



## జర్నలిస్టులు ఉగ్రవాదులా?

- టీడీపీ ప్రభుత్వం జర్నలిస్టులపై కక్ష సాధిస్తోందని జగన్ ఆరోపణ
- ప్రశ్నించే గొంతుకలపై అక్రమ కేసులు పెడుతున్నారని తీవ్ర విమర్శ
- జర్నలిస్టులు పూడి శ్రీహరి, కేవీఆర్‌పై కేసులను ప్రస్తావించిన జగన్
- ఇది రెడ్‌బుక్ పాలనకు నిదర్శనమంటూ చంద్రబాబుపై ధ్వజం
- చంద్రబాబు రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్నారని జగన్ వ్యాఖ్య

2లో

# రూ.16 కోట్ల ఇంజెక్షన్ తో పునర్జన్మ...

- చిన్నారి పునర్విక ప్రాణాలు కాపాడిన మంత్రి నారా లోకేష్
- అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారి పునర్విక
- రూ.16 కోట్ల విలువైన ఇంజెక్షన్ ఒక్కటే మార్గం
- ప్రజల సాయంతో రూ.10 కోట్లు, మిగిలిన మొత్తానికి లోకేష్ హామీ
- ఇంజెక్షన్‌ను విదేశాల నుంచి తెప్పించిన మంత్రి
- లోకేష్ సమక్షంలో చిన్నారికి జీన్ థెరపీ ఇంజెక్షన్ ఇచ్చిన వైద్యులు
- ప్రాణం నిలిపిన లోకేష్‌కు, దాతలకు కన్నీళ్లతో కృతజ్ఞతలు తెలిపిన తల్లిదండ్రులు

లక్షల హృదయాల ప్రార్థనలు ఓవైపు, మంత్రి నారా లోకేశ్ కృషి మరోవైపు... అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారి పునర్విక ప్రాణాన్ని నిలబెట్టాయి. కొన్ని నెలలుగా 'సేవ్ పునర్విక' అంటూ సామాజిక మాధ్యమాల్లో సాగిన మానవతా ఉద్యమానికి సార్థకత లభించింది. ఆ పసిమొగ్గకు ప్రాణం నిలిచింది. అరుదైన స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ (ఎస్ఎంఏ టైప్-1) వ్యాధితో ప్రాణాలతో పోరాడుతున్న ఏడాది చిన్నారి పునర్వికకు మంత్రి నారా లోకేష్ రూపంలో అందిన ఆపన్నహస్తం, పునర్జన్మను ప్రసాదించింది.





## కాంగ్రెస్ ప్రభుత్వం భూమి ఇవ్వకుంటే మనమే ఆక్రమించుకుందాం: కవిత పిలుపు

- ఉద్యమకారులకు ఇస్తామన్న హామీలు నెరవేర్చాలని కవిత డిమాండ్
- లేదంటే కాంగ్రెస్ నాయకులు బయట తిరిగే పరిస్థితి ఉండదని హెచ్చరిక
- అసెంబ్లీలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీల ఊసే ఎత్తలేదని ఆగ్రహం

2లో

# ముసుగు రాజకీయాలు వద్దు..

(మొదటి పేజీ తరువాయి)

వీగిపోవడం చట్టాల ఓటమి కాదని, అది మోదీ ప్రభుత్వ చిత్తశుద్ధికి జరిగిన ఓటమి అని వ్యాఖ్యానించారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో సీట్ల పెంపు (డిలిమిటేషన్), రిజర్వేషన్ల రద్దు వంటి ప్రయత్నాలను ప్రతిపక్షాలన్నీ కలిసికట్టుగా అడ్డుకున్నాయని, ఇది బీజేపీ అహంకారానికి పట్టిన చెంపపెట్టు అని ఆయన పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లోనే ప్రజలు బీజేపీ కుట్రలను ఓడించారని, ఇప్పుడైనా పంతాలకు పోకుండా మహిళా రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అడ్డంకి కాదని, తాము బిల్లుకు వ్యతిరేకం కాదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. "ఒక గంటలో చట్టాన్ని సవరిస్తామని అమిత్ షా గతంలో చెప్పారు కదా.. ఇప్పుడు మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టాన్ని తీసుకురండి, ఆ బిల్లు పాస్ అయ్యేలా కాంగ్రెస్ పార్టీ లీడ్ తీసుకుంటుంది" అని ఆయన సవాల్ విసిరారు. 2027లో జరిగే యూపీ అసెంబ్లీ ఎన్నికల్లోనే మహిళా రిజర్వేషన్లు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ సీట్లలోనే మహిళలకు కేటాయింపులు చేసేలా ఎటువంటి రాజ్యాంగ సవరణలు చేసినా తమ మద్దతు ఉంటుందని, కానీ జనాభా ప్రాతిపదికన దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసేలా సీట్ల పెంపును ముడిపెడితే మాత్రం సహించేది లేదని హెచ్చరించారు. దక్షిణాది రాష్ట్రాల పట్ల కేంద్రం వివక్ష చూపుతోందని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కేంద్రం ఇచ్చిన పిలుపు మేరకు జనాభా నియంత్రణను పాటించినందుకు దక్షిణాది రాష్ట్రాలను అభినందించాల్సింది పోయి, సీట్ల సంఖ్య తగ్గించి శిక్ష వేయాలని చూడటం దుర్మార్గమన్నారు. సీట్ల పెంపు విధానంపై మోదీ ఎంచుకున్న పద్ధతికి తాము వ్యతిరేకమని స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ల కోసం అవసరమైతే కొందరు మగవారి సీట్లను వదులుకోవాల్సి వస్తుందని, తన నియోజకవర్గం రిజర్వ్ అయినా తాను సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. ఇదే క్రమంలో బీజేపీ నేతలు కిషన్ రెడ్డి, లక్ష్మణ్ భజన రాజకీయాలు మాని రాష్ట్ర ప్రయోజనాల కోసం పని చేయాలని హితవు పలికారు. అలాగే, పార్లమెంట్ నిబంధనలపై అవగాహన లేకుండా మాట్లాడుతున్న తేజస్వి సూర్య వంటి నేతలకు కనీస జ్ఞానం కల్పించాల్సిన అవసరం ఉందని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం భూమి ఇవ్వకుంటే మనమే ఆక్రమించుకుందాం: కవిత పిలుపు

తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామన్న భూమి ఇవ్వకపోతే మనమే ఆక్రమించుకుందామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ జాగృతి ఇప్పటికే ఉద్యమకారుల తరఫున ఎన్నో పోరాటాలు చేసిందని, మున్ముందు ఉద్యమకారులతో కలిసి పనిచేస్తుందని అన్నారు. ఉద్యమకారులకు, అమరవీరుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో 'చలో సెక్రటరియేట్' పేరుతో సచివాలయ ముట్టడికి బయలుదేరగా తెలంగాణ జాగృతి కార్యకర్తలు, ఉద్యమకారులను పోలీసులు అరెస్టు చేసి సమీప పోలీస్ స్టేషన్‌లకు తీసుకువెళ్లారు. మెహిదీపట్నం పోలీస్ స్టేషన్‌లో అరెస్టైన వారిని కవిత పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక కూడా ఉద్యమకారులను జైల్లో పెట్టడం దురదృష్టకరమని అన్నారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తప్పించుకుంటోందని ఆరోపించారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే కాంగ్రెస్ నాయకులు బయట తిరిగే పరిస్థితి ఉండదని హెచ్చరించారు. ఉద్యమకారులకు భూమి, పెన్షన్ హామీని అమలు చేయకుంటే జాగృతి ఆధ్వర్యంలో భూపోరాటాలు చేసి భూమి ఆక్రమించుకుంటామని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ముందున్నదే ఉద్యమకారులని కవిత తెలిపారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలు రాష్ట్రాన్ని పాలించినప్పటికీ, ఉద్యమకారులకు దక్కాల్సిన గౌరవం దక్కలేదని విమర్శించారు. అమరవీరుల కుటుంబాలకు, ఉద్యమకారులకు పెన్షన్, భూమి ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వాటిని నెరవేర్చడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండున్నరేళ్లు గడుస్తున్నా హామీ నెరవేర్చకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై తెలంగాణ జాగృతి ఒత్తిడి చేస్తే, ఉద్యమకారుల బిల్లు పెడతామని హామీ ఇచ్చారని, కానీ అసెంబ్లీలో ఆ ఊసే ఎత్తకుండా మోసం చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల కోసం ఉద్యమకారులు సచివాలయాన్ని ముట్టడించే పరిస్థితి రావడం దురదృష్టకరమని అన్నారు. ఉద్యమకారులు ధైర్యంగా ఉండాలని, మనం కొట్లాడి తెచ్చుకున్నతెలంగాణలో హక్కులు సాధించుకోవడం కష్టమేమీ కాదని అన్నారు.

# ఇరాన్ మమ్మల్ని బ్లాక్‌మెయిల్ చేయలేదు



ఒకవైపు హర్మూజ్ జలసంధి, ఇరాన్ నౌకాశ్రయాలను అమెరికా దిగ్బంధించడం, మరోవైపు జలసంధిని మూసివేసినట్లు ఇరాన్ ప్రకటించడం మరోసారి ప్రపంచవ్యాప్తంగా చమురు ఆందోళనలకు కారణమైంది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. హర్మూజ్ జలసంధిని మూసివేయడం ద్వారా ఇరాన్ తమపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేస్తోందని, కానీ ఇలాంటి వాటిని ఉపేక్షించేది లేదని అన్నారు. ఇరాన్ తమను బ్లాక్‌మెయిల్ చేయలేదని హెచ్చరించారు. "టెహ్రాన్ దశాబ్దాలుగా ఇలాగే వ్యవహరిస్తోంది. కానీ వారు మమ్మల్ని బ్లాక్ మెయిల్ చేయలేరు" అని వైట్ హౌస్ లో విలేకరుల సమావేశంలో ట్రంప్ అన్నారు. ఇరుపక్షాల మధ్య చర్చలు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. ఇరాన్‌తో సంప్రదింపులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈరోజు ముగిసే సమయానికి సంప్రదింపులకు సంబంధించి కొంత సమాచారం లభిస్తుందని వెల్లడించారు. హర్మూజ్ జలసంధిని తెరుస్తున్నట్లు ఇరాన్ తొలుత ప్రకటించింది. ఇరవై నాలుగు గంటలు తిరగక ముందే తిరిగి మూసివేస్తున్నట్లు ప్రకటించింది. తమ ఓడరేవుల చుట్టూ అమెరికా తన దిగ్బంధనాన్ని కొనసాగిస్తున్నందువల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఇరాన్ తెలిపింది.

# మహిళా బిల్లును అడ్డుకోవడం భ్రూణహత్యే

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. ఈ పరిణామం తనను తీవ్రంగా బాధించిందని, మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం భ్రూణహత్యతో సమానమని ఆవేదన వ్యక్తం చేశారు. "ఈ సవరణ ఎవరి హక్కులనూ హరించడానికి కాదు. దేశ జనాభాలో సగభాగమైన మహిళలకు దశాబ్దాలుగా నిరాకరించిన హక్కులను అందించడానికే. మేం నిజాయతీతో, స్పష్టమైన ఉద్దేశంతో చేసిన ఈ పవిత్ర మహాయజ్ఞాన్ని విపక్షాలు అడ్డుకున్నాయి" అని మోదీ అన్నారు. 21వ శతాబ్దంలో భారత మహిళలకు కొత్త అవకాశాలు కల్పించి, వారి పురోగతికి అడ్డంకులను తొలగించేందుకే ఈ చట్టాన్ని తీసుకొచ్చామని వివరించారు. దేశాభివృద్ధిలో మహిళలను నిజమైన భాగస్వాములుగా చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌కు మహిళా రిజర్వేషన్లపై మొదటి నుంచి వ్యతిరేకతే ఉందని, గతంలో జరిగిన ప్రయత్నాలను కూడా ఆ పార్టీ అడ్డుకున్న చరిత్రను ప్రధాని గుర్తుచేశారు. "ఈసారి కూడా తప్పుడు వాదనలు, పక్కదారి పట్టించే ఎత్తుగడలతో చట్టాన్ని అడ్డుకున్నారు. ఈ చర్యలతో ఆ పార్టీలు భారత మహిళల ముందు తమ నిజ స్వరూపాన్ని బయటపెట్టుకున్నాయి. దశాబ్దాల నాటి తప్పులను సరిదిద్దుకునేందుకు వచ్చిన అవకాశాన్ని కాంగ్రెస్ జారవిడుచుకుంది" అని విమర్శించారు. కుటుంబ పార్టీలైన కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీలు మహిళలు రాజకీయంగా ఎదగడాన్ని సహించలేవని ఆరోపించారు. సంస్కరణలను వ్యతిరేకించడం కాంగ్రెస్‌కు వెన్నతో పెట్టిన విద్య అని మోదీ విమర్శించారు. "జన్ ధన్, జీఎస్టీ, డిజిటల్ చెల్లింపులు వంటి కీలక సంస్కరణలను కాంగ్రెస్ వ్యతిరేకించింది. సైనికుల కోసం తెచ్చిన 'వన్ ర్యాంక్ వన్ పెన్షన్'ను 40 ఏళ్ల పాటు అడ్డుకున్న చరిత్ర వారిది. ఉగ్రవాదం, నక్సలిజంపై ఆ పార్టీ వైఖరిని దేశం మర్చిపోదు" అని మోదీ దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ ఒక పరాన్నజీవి అని, ప్రాంతీయ పార్టీలపై ఆధారపడి బతుకుతోంది అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. డీలిమిటేషన్ అంశంపై కూడా విపక్షాలు అసత్య ప్రచారం చేసి ప్రజలను తప్పుదోవ పట్టించాయని మండిపడ్డారు. డీలిమిటేషన్ వల్ల ఏ రాష్ట్రానికీ నష్టం జరగదని, పైగా అన్ని రాష్ట్రాలకు లోక్‌సభలో ప్రాతినిధ్యం పెరుగుతుందని తాను హామీ ఇచ్చినా వినలేదన్నారు. "ఈ బిల్లును అడ్డుకోవద్దని, కావాలంటే ఈ ఘనతను మీరే తీసుకోండని విపక్ష నేతలకు విజ్ఞప్తి చేసినా వారు పెడచెవిన పెట్టారు. ఇవాళ మాకు సంఖ్యాబలం తక్కువగా ఉండొచ్చు. కానీ మహిళా రిజర్వేషన్ సాధన కోసం మా పోరాటం ఆగదు. చట్టసభల్లోకి రావాలన్న మహిళల కలలను ధ్వంసం చేసిన కాంగ్రెస్, దాని మిత్రపక్షాలకు రాబోయే ఎన్నికల్లో దేశ మహిళలు గట్టిగా బుద్ధి చెబుతారు. వారు ఇప్పటికైనా ప్రాయశ్చిత్తం చేసుకోవాలి" అని మోదీ హెచ్చరించారు. ఈ బిల్లును అడ్డుకున్న పాపం ఆ పార్టీలను జీవితాంతం వెంటాడుతుందని ఆయన వ్యాఖ్యానించారు.

### నీచ రాజకీయాల కోసం కాంగ్రెస్, డీఎంకే రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్నాయి

కాంగ్రెస్, డీఎంకే, వాటి మిత్ర పక్షాలు నీచ రాజకీయాల కోసం మహిళా రిజర్వేషన్ బిల్లును లోక్ సభలో అడ్డుకున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ల కోసం ఎన్డీయే ప్రభుత్వం ఎంతో కృషి చేసినప్పటికీ దురదృష్టవశాత్తూ ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కోయంబత్తూరులో నిర్వహించిన ప్రచార సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 2011 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ ద్వారా తమిళనాడు రాష్ట్రానికి మరిన్ని లోక్ సభ స్థానాలు రావాల్సి ఉండగా, డీఎంకే దానిని అడ్డుకుందని మండిపడ్డారు. తమిళనాడుకు మరిన్ని సీట్లు రావాలని డీఎంకే కోరుకోకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. సాధారణ కుటుంబాల సోదరీమణులూ పార్లమెంటుకు రావాలని తాను కోరుకున్నానని అన్నారు. మహిళలకు రిజర్వేషన్లు ఇచ్చినప్పటికీ, ఆ క్రెడిట్‌ను ప్రతిపక్షాలే తీసుకోవాలని కూడా తాను సూచించానని ఈ సందర్భంగా మోదీ గుర్తు చేశారు.

## రూ.16 కోట్ల ఇంజెక్షన్ తో పునర్జన్మ...

(మొదటి పేజీ తరువాయి)

మాటలతో చెప్పలేని ఆవేదన నుంచి ఆనందభాష్పాలు రాల్చే క్షణాలకు ఈ కథ నిలువుటద్దం. అన్నగా అండగా నిలుస్తానని ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, రూ.16 కోట్ల విలువైన జీవన సంజీవనిని అందించి, ఆ చిట్టి చెల్లెలి చిరునవ్వును కాపాడారు లోకేష్. హైదరాబాద్‌లోని రెయిన్‌బో ఆసుపత్రిలో మంత్రి లోకేష్ సమక్షంలోనే వైద్యులు శనివారం ఉదయం ఆ ఇంజెక్షన్ ను పునర్వికకు అందించారు. ఈ ఘట్టంతో కొన్ని నెలలుగా సాగిన "సేవ్ పునర్విక" ఉద్యమం విజయవంతంగా ఫలించింది. కర్నూలు జిల్లా వెల్దుర్తికి చెందిన జంపాల మంగళ సురేష్ కుమార్, పుష్పావతి దంపతుల కుమార్తె పునర్విక. క్షవరం వృత్తి చేసుకుని జీవనం సాగించే సురేష్ కుమార్ కుటుంబానికి, తమ కుమార్తెకు ప్రాణాంతక వ్యాధి సోకిందని తెలియడంతో మిన్ను విరిగి మీద పడ్డట్టయింది. పుట్టిన ఆరు నెలలైనా చిన్నారిలో కదలికలు లేకపోవడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు, హైదరాబాద్ రెయిన్‌బో ఆసుపత్రిని ఆశ్రయించారు. అక్కడ వైద్యులు పునర్వికకు స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ సోకినట్టు నిర్ధారించారు. ఈ వ్యాధికి అమెరికా నుంచి తెప్పించే రూ.16 కోట్ల విలువైన ఇంజెక్షన్ ఒక్కటే మార్గమని తేల్చిచెప్పారు. దీంతో కన్నీరుమున్నీరైన ఆ తల్లిదండ్రులు, తమ కుమార్తెను కాపాడుకోవడానికి దాతల సహాయం కోరుతూ ఈ ఏడాది జనవరిలో సోషల్ మీడియా వేదికగా అభ్యర్థించారు. "సేవ్ పునర్విక" పేరుతో సాగిన ఈ ప్రచారానికి లక్షలాది హృదయాలు స్పందించాయి. ఫిబ్రవరి నాటికి సుమారు రూ.10 కోట్ల విరాళాలు సమకూరాయి. అయినా, ఇంకా భారీ మొత్తంలో డబ్బు అవసరం కావడంతో, తల్లిదండ్రులు ఎక్స్ ద్వారా మంత్రి నారా లోకేష్‌ను సాయం కోరారు.

# తెలంగాణలో మండుతున్న ఎండలు..

తెలంగాణ రాష్ట్రంలో భానుడి భగభగతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం తొమ్మిది గంటల నుంచే బయటకు రాలేని పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటాయి. కొమురంభీమ్ జిల్లాలోని కెరమెరిలో అత్యధికంగా 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. నిజామాబాద్ జిల్లాలోని మెండోరాలో 44.5 డిగ్రీలు, జగిత్యాల జిల్లా ఎండపల్లిలో 44.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తెలంగాణలోని అన్ని ప్రాంతాల్లో గత సంవత్సరం ఇదే రోజుతో పోలిస్తే ఉష్ణోగ్రతలు మూడు నుంచి నాలుగు డిగ్రీలకు పైగా పెరిగాయి. గత సంవత్సరం ఇదే రోజున అత్యధిక ఉష్ణోగ్రత 43.4 డిగ్రీలు కాగా, ఈ సంవత్సరం నేడు 44.6 డిగ్రీలుగా నమోదైంది. రోజురోజుకు ఎండలు పెరుగుతున్నందున చిన్నారులు, వృద్ధులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ సూచించింది. అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని కోరింది.

# జర్నలిస్టులు ఉగ్రవాదులా?



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుపైనా, కూటమి ప్రభుత్వంపైనా వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ప్రశ్నించే గొంతుకలను అణచివేస్తున్నారని, ప్రత్యేకంగా జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకుని అక్రమ కేసులు బనాయిస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తే దేశద్రోహమా అని నిలదీశారు. ఇది జంగిల్ రాజ్ కాదా అని ఆయన ప్రశ్నించారు. సీనియర్ జర్నలిస్టులైన పూడి శ్రీహరి, కేవీఆర్‌లపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్టు జగన్ తెలిపారు. "బీసీ వర్గానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ పూడి శ్రీహరి చేసిన తప్పేంటి? అతనిపై అక్రమ కేసులు పెట్టి, ఇంట్లో సోదాలు చేయడానికి అతనేమైనా ఉగ్రవాదా? టెర్రరిస్టా?" అని జగన్ ప్రశ్నించారు. అదేవిధంగా, తెలంగాణకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ కేవీఆర్ ఇంట్లో లేని సమయంలో ఆయన కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేయడం రెడ్‌బుక్ పాలనకు నిదర్శనమని ఆరోపించారు. పొలిటికల్ గవర్నెన్స్ ముసుగులో ఇలాంటి అరాచకాలకు పాల్పడతారా అని నిలదీశారు. గడిచిన రెండేళ్లలో మహిళలు, బాలికలపై జరిగిన ఎన్నో దాడుల ఘటనల్లో నిందితులపై చర్యలు తీసుకోని ప్రభుత్వం, తమను ప్రశ్నించిన వారిపై మాత్రం వెంటనే కేసులు పెడుతోందని జగన్ విమర్శించారు. "మీ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు మహిళలపై అత్యాచారాలు, హత్యలు చేసినా వారిపై చర్యలు తీసుకోలేదు. కానీ, వాస్తవాలు మాట్లాడితే మీకు ఎందుకు అంత ఉలుకు?" అని ప్రశ్నించారు. పౌరులకు రక్షణ కల్పించడంలో విఫలమై, స్వార్థ రాజకీయాల కోసం వ్యవస్థలను దుర్వినియోగం చేయడం సుపరిపాలన అవుతుందా అని జగన్ అన్నారు. ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతున్నారని, ఈ చర్యలకు కచ్చితంగా మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. "మీరు చేస్తున్న దుర్మార్గాలకు దేవుడు, ప్రజలు బుద్ధి చెప్పే రోజు దగ్గర్లోనే ఉంది" అని జగన్ తన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కక్ష సాధింపు చర్యలు, అక్రమ అరెస్టులు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

# ఇక్కడ ఉన్నది 1995 సీఎం

(మొదటి పేజీ తరువాయి)

నిడదవోలులో నిర్వహించిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గత ప్రభుత్వం పేదల కోసం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లను కక్షపూరితంగా మూసివేసిందని, పేదలకు కడుపునిండా అన్నం పెట్టలేని ప్రభుత్వాలు ఉన్నా ఒకటే లేకపోయినా ఒకటేనని విమర్శించారు. రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, కేంద్రంలో నరేంద్ర మోదీ ఉన్నారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని, ఎవర్నీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని గట్టిగా హెచ్చరించారు.



**గొడ్డలి పార్టీ ఆగడాలు సాగనివ్వను**

సుపరిపాలన అందించడమే తమ కూటమి లక్ష్యమని చంద్రబాబు అన్నారు. గత ప్రభుత్వం పోలవరం డయాఫ్రం వాల్‌ను గోదావరిలో కలిపేసిందని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరాన్ని పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రానికి రూ. 20 లక్షల కోట్ల పెట్టుబడులు రాబోతున్నాయని, తద్వారా 23 లక్షల ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. అమరావతికి రాజధానిగా చట్టబద్ధత లభించిందని, గతంలో 33 వేల ఎకరాలు ఇచ్చిన రైతులతో పాటు ఇప్పుడు మరో 10 గ్రామాల రైతులు కూడా భూములు ఇచ్చేందుకు ముందుకొచ్చారని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 269 అన్న క్యాంటీన్లు తిరిగి పనిచేస్తున్నాయని, పేదల ఆకలి తీర్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో కాంగ్రెస్ పార్టీ దశాబ్దాలుగా మహిళలను మోసం చేస్తోందని చంద్రబాబు తీవ్రంగా విమర్శించారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును ప్రతిసారీ అడ్డుకోవడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందన్నారు. 1996లో దేవెగౌడ ప్రధానిగా ఉన్నప్పుడు, తాను యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా ఉండగా బిల్లు పెడితే కాంగ్రెస్ సహకరించలేదని గుర్తుచేశారు. ఆ తర్వాత వాజ్‌పేయి హయాంలో నాలుగుసార్లు బిల్లు తెచ్చినా కాంగ్రెస్ అడ్డుపడిందని ఆరోపించారు. 2010లో యూపీఏ అధికారంలో ఉన్నప్పుడు రాజ్యసభలో ఆమోదం పొందిన బిల్లును లోక్‌సభ ముందుకు తీసుకురాకుండా మహిళలకు ద్రోహం చేసిందన్నారు. ఇప్పుడు ప్రధాని మోదీ పట్టుదలతో బిల్లు తెస్తే, డీలిమిటేషన్ పేరుతో మళ్లీ అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని, వారి లాజిక్ ఏంటో అర్థం కావడం లేదన్నారు. మహిళలకు 33% రిజర్వేషన్లు అమలయ్యే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. మహిళల సామర్థ్యాన్ని గుర్తించి గౌరవించిన ఘనత తమ ప్రభుత్వాలదేనని చంద్రబాబు అన్నారు. ఎన్టీఆర్ హయాంలో స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు, ఆస్తిలో సమాన హక్కు కల్పించారని గుర్తుచేశారు. తాను డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి మహిళల ఆర్థిక ప్రగతికి బాటలు వేశానని, నేడు డ్వాక్రా మహిళలు రూ. 50 వేల కోట్ల రుణాలు తీసుకునే స్థాయికి ఎదిగారని తెలిపారు. తమ ప్రభుత్వం 'సూపర్ సిక్స్' హామీలను సూపర్ హిట్ చేసిందని, ప్రతి నెలా 63 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నామని, తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల వంటి పథకాలతో మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని వివరించారు.



# మున్సిపల్ కార్యాలయం తనిఖీ చేసిన ఎమ్మెల్యే

**పలు విభాగాలు క్షుణ్ణంగా పరిశీలించిన ఎమ్మెల్యే**

**ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని ఆదేశం.**



**తణుకు, వజ్రభారతి, ఏప్రిల్ 18:** ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి అత్యవసరాలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి మున్సిపల్ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ కోరారు. శనివారం తణుకు మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే కార్యాలయంలోని టౌన్‌ప్లానింగ్, అడ్మిన్, రెవెన్యూ విభాగాలను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ప్రజలకు అందుతున్న సౌకర్యాలు, సేవల నాణ్యత పరిశీలించి సందర్శకులతో మాట్లాడారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట వివిధ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వడదెబ్బ బాధితులకు పరామర్శ

**బాధితులకు మెరుగైన వైద్యం అందించండి. సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర**



పత్తికొండ ఏప్రిల్ 18 (వజ్ర భారతి న్యూస్): పత్తికొండ పట్టణంలో వడదెబ్బ తాకిడి వల్ల వృద్ధులు పిల్లలు గర్భిణీలు అనేకమంది పత్తికొండ పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి వైద్యం తీసుకుంటున్న విషయం తెలుసుకున్న పత్తికొండ మండల సిఐటియు కార్యదర్శి ఎం. రవిచంద్ర శనివారం వారిని పరామర్శించారు. వైద్యం అందిస్తున్న ప్రభుత్వ వైద్య అధికారిని డాక్టర్ హరిక తో సంభాషించి మంచి వైద్యం అందించాలని ఆమెను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తికొండ మండలం పరిధిలో గత పది రోజుల నుండి ఎండ తీవ్రత ఎక్కువైందని ప్రతిరోజు 38 నుండి 40 డిగ్రీలు ఉష్ణోగ్రత ఉంటుంది ఎండ తీవ్రత వల్ల ఇళ్లల్లో ఉండే వృద్ధులు గర్భిణీలు ఆడుకునే చిన్నపిల్లల పై ఎండ ప్రభావం తీవ్రంగా చూపి ఎండ వడ తగలడం వల్ల వారు తీవ్రంగా డీహైడ్రేషన్ అవ్వడం జరుగుతుందని అలాంటి సమయంలో వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి వైద్యం తీసుకోవాలని ఆయన సూచించారు.ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకుంటూ, తగిన జాగ్రత్తలు పాటించాలని వృద్ధులు గర్భిణీలు వీలైనంతగా నీడ పాటున ఉండేలాగా చూసుకోవాలని చిన్నపిల్లలను ఆధ మరిచి కూడా మండుటెండల్లో విడవకుండా వారిని ఇళ్లలోనే ఉండేటట్లు చూసుకోవాలని ఆయన సూచించారు మెరుగైన వైద్యం అందిస్తున్న ప్రభుత్వ హాస్పిటల్ సిబ్బంది పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ హారిక మాట్లాడుతూ ఎండ వడ తగిలిన వారు వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు వచ్చి వైద్యం తీసుకోవాలని ప్రభుత్వ వైద్యశాలలో మంచి వైద్యం అందించడం జరుగుతుందని వచ్చిన వెంటనే ఎక్కించి వడదెబ్బ కాకిని తగ్గించే ప్రయత్నం జరుగుతుందని దానికి సంబంధించిన మందులు కూడా ప్రభుత్వం సరఫరా చేయడం జరుగుతుందని చాలామంది ఎండబడ తగలడం ప్రభుత్వ వైద్యశాలలో వైద్యం తీసుకుని నయమై పోవడం జరుగుతుందని అనవసరంగా ప్రైవేట్ వైద్యశాలలకు వెళ్లి ఆర్థిక ఇబ్బందులు పడకుండా చూసుకోవాలని ప్రభుత్వ వైద్యశాలలోనే మంచి వైద్యం అందుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకుడు రాజుల కారప్ప తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు సన్నాహాలు

**'డ్రగ్స్ వద్దు బ్రో' నినాదంతో టోర్నమెంట్ నిర్వహణ.. మే ఒకటి నుంచి తణుకులో పోటీలు**






**తణుకు, వజ్రభారతి, ఏప్రిల్ 18:** యువతను ప్రభావితం చేసే విధంగా గంజాయి,డ్రగ్స్ వంటి వాటికి దూరంగా ఉండేందుకు వాటి వైపు యువత మరలకుండా క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ తెలిపారు. తణుకు నియోజకవర్గంలో ఎన్టీఆర్ క్రికెట్ టోర్నమెంట్ మూడో దశ నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. శనివారం తణుకు కూటమి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని వివరాలు వెల్లడించారు. డ్రగ్స్ వద్దు బ్రో అనే నినాదంతో ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తణుకు నియోజకవర్గంలోని యువత ఈ క్రికెట్ టోర్నమెంట్ లో భాగస్వాములు చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. మొదటి స్థానంలో నిలిచిన విజేతలకు రూ. 60 వేలు, రెండో స్థానంలో నిలిచిన విజేతలకు రూ. 30వేలు, మూడో స్థానంలో నిలిచిన జట్టుకు రూ. 15 వేలు నగదు బహుమతితో పాటు వివిధ కేటగిరీల్లో కన్సోలేషన్ బహుమతులు అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు నుంచి స్వర్గీయ నందమూరి తారక రామారావు పేరుతో యువతకు ప్రతి ఏటా మే నెలలో క్రికెట్ టోర్నమెంట్ నర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ టోర్నమెంట్ లో పాల్గొని జట్టు సభ్యులకు స్పోర్ట్స్ కిట్ అందజేస్తామని తెలిపారు. ఈనెల 25 వరకు రిజిస్ట్రేషన్లు జరుగుతాయని మే 1వ తేదీ నుంచి టోర్నమెంట్ జరుగుతుందని చెప్పారు. టోర్నమెంట్ లో పాల్గొనే జట్లు ప్రకారం మే నెల అంతా టోర్నమెంట్ నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నట్లు వెల్లడించారు. నియోజకవర్గంలోని యువత తమ ప్రతిభను చాటుకునే విధంగా ప్రతి ఒక్కరు ఈ టోర్నమెంట్ లో భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం క్రికెట్ టోర్నమెంట్ కు సంబంధించి బ్రోచర్లు, వెబ్ సైటును ఎమ్మెల్యే రాధాకృష్ణ ప్రారంభించారు.టోర్నమెంట్‌కు సంబంధించిన పూర్తి వివరాల కోసం: https://www.tanukuntrcricket.in/? దీనిలో రిస్ట్ రావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 26,27,28 తేదీలలో తిరుపతిలో జరుగనున్న ఏఐటీయూసీ 18వ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలి...

**ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు...**



**భీమవరం, వజ్రభారతి,ఏప్రిల్ 18:** ఈనెల 26,27,28 తేదీలలో తిరుపతిలో జరుగనున్న ఏఐటీయూసీ 18 వ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు పిలుపునిచ్చారు. శనివారం భీమవరం ఇండస్ట్రీరియల్ ఎస్టేట్ లోని రైస్ మిల్ వద్ద ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భీమారావు మాట్లాడుతూ దేశంలోనే తొలి కేంద్ర కార్మిక సంఘంగా ఏఐటీయూసీ 1920 అక్టోబరు 31న బొంబాయి నగరంలో ఆవిర్భవించిందన్నారు.తొలి అధ్యక్షునిగా లాలాలజపతిరాయ్ ఎన్నికయ్యారన్నారు. చిత్తరంజన్ దాస్, మోతీలాల్ నెహ్రూ, బాలగంగాధర తిలక్ లాంటి యోధానుయోధులు ఏఐటీయూసీ ఆవిర్భావంలో కీలకపాత్ర నిర్వహించారన్నారు. వందేళ్ళకు పైబడిన ఉద్యమ చరిత్ర ఏఐటీయూసీ కుందన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వమే కార్మిక చట్టాలను, హక్కులను సాధించిన ఘనత ఏఐటీయూసీ దన్నారు.రక్తతర్పణలు, ప్రాణత్యాగాలు చేసి పోరాడి సాధించిన 29 కార్మిక చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం రద్దు చేసి కార్మికులకు వ్యతిరేకంగా కార్పొరేట్ లకు, యజమానులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చిందన్నారు. ఈ లేబర్ కోడ్స్ తో కార్మికులు కట్టుబానిసలుగా మారతారన్నారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దు 29 కార్మిక చట్టాల అమలుకు తిరుపతిలో జరుగుతున్న ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభల్లో పోరాట కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. మహాసభలు సందర్భంగా ఈనెల 26న తిరుపతిలో జరిగే కార్మిక ప్రదర్శన, బహిరంగ సభల్లో జిల్లా నుంచి అధికసంఖ్యలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని భీమారావు కోరారు. ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెల్లబోయిన రంగారావు, మీటర్ రీడర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పెనుమాక జాకబ్,రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పోతుల యాకోబు, పాలా త్రిమూర్తులు, సరిదే రామనాయుడు, పాలా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి సేవిస్తున్న ముగ్గురు వ్యక్తులు అరెస్టు



**సరఫరా చేస్తున్న వ్యక్తి పరార్**

**కోటనందూరు, ఏప్రియల్ 18, వజ్రభారతి:** కాకినాడ జిల్లా, కోటనందూరు లో గంజాయి సేవిస్తున్న ముగ్గురు యువకులను అరెస్ట్ చేసినట్లు కోటనందూరు ఎస్సై టి రామకృష్ణ తెలియజేశారు. పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి 8 గంటల సమయంలో తుని- నర్సీపట్నం రోడ్డు సమీపంలో ఉన్న ఖాళీ ప్రదేశంలో కొంతమంది వ్యక్తులు గంజాయి సేవిస్తున్నారన్న సమాచారంతో ఎస్సై రామకృష్ణ తన సిబ్బందితో అక్కడికి చేరుకొని దాడి నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడున్న వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నించిగా పోలీస్ సిబ్బంది ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ కడారి చిన్ని బాబు తుని, సందీప్ రౌతులపూడి, కొంతం సాయి గణేష్ కొలిమేరు గ్రామాలకు చెందిన వారని, వారి వద్ద నుండి సుమారు 250 గ్రాములు గంజాయి, రెండు సెల్ ఫోన్లు, రెండు మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నామని, గంజాయి సరఫరా చేస్తున్న వడ్లమూరి గంగాధర్ మరియు కొంతమంది వ్యక్తులు పరారీలో ఉన్నారని, ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని, పరారిలో ఉన్న నిందితులను త్వరలోనే పట్టుకుని చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. గ్రామాల్లో గంజాయి వంటి మాదక ద్రవ్యాల వినియోగం మరియు అక్రమ రవాణా పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్కు తెలియజేయాలని అన్నారు.

# బడి పిలుస్తుంది కార్యక్రమానికి శ్రీ సొంగా రోషన్ కుమార్ శ్రీకారం

**ఇంటింటి ప్రచారంతో విద్య ప్రాముఖ్యతపై అవగాహన**

**లింగపాలెం (వజ్ర భారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ ఏప్రిల్ 18:** లింగపాలెం మండలం ధర్మాజీగూడెం గ్రామంలో నిర్వహించిన బడి పిలుస్తుంది కార్యక్రమాన్ని శాసన సభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులను కలుసుకున్నారు. పిల్లలను తప్పనిసరిగా పాఠశాలకు పంపించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రతి చిన్నారికి విద్య ఎంతో అవసరమని, భవిష్యత్తుకు అది పునాది అని వివరించారు.ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, సౌకర్యాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు అందించే యూనిఫామ్‌లు, మధ్యాహ్న భోజన పథకం, తల్లికి వందనం వంటి పథకాలను వివరించారు. పిల్లలు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరవాలని సూచించారు. చదువు ద్వారా మంచి భవిష్యత్తు నిర్మించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## వెంకట్ రాముడు మరియు శంకరమ్మ మృతదేహానికి నివాళులు అర్పించిన

### పత్తికొండ నియోజకవర్గం బిజెపి యువ నాయకుడు తుగ్గలి నవీన్ రెడ్డి

**తుగ్గలి ఏప్రిల్ 18 ( వజ్ర భారతి న్యూస్):** తుగ్గలి మండల కేంద్రంలోని వెంకట్ రాముడు మరియు శంకరమ్మ మృతులు పట్ల తుగ్గలి నవీన్ రెడ్డి సంతాపం తెలిపారు. శనివారం వెంకట్ రాముడు మరియు శంకరమ్మ,భౌతిక కాయాన్ని తుగ్గలి నవీన్ రెడ్డి సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని తుగ్గలి నవీన్ రెడ్డి తెలిపారు. బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు....

## జీలుగుమిల్లి పంచాయతీకి రెండో చెత్త సేకరణ వాహనం

### గ్రామ శుభ్రతకు మరింత బలం -- సర్పంచ్ చిర్రి జగదాంబ




**జీలుగుమిలి (వజ్ర భారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ ఏప్రిల్ 18:** జీలుగుమిల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో చెత్త సేకరణలో ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రెండో వాహనాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు సర్పంచ్ చిర్రి జగదాంబ తెలిపారు.ఇప్పటివరకు ఒకే వాహనం ఉండటం వల్ల సమయానికి చెత్త సేకరణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు.గ్రామ పరిశుభ్రతను మెరుగుపరచాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు.పంచాయతీ కార్యదర్శి అశోక్ ఆధ్వర్యంలో కొత్త చెత్త సేకరణ వాహనం గ్రామానికి తీసుకురావడం జరిగిందన్నారు.అదేవిధంగా ఫ్రెజర్ బాక్స్‌ను కూడా పంచాయతీకి అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ చర్యతో గ్రామంలో శుభ్రత మరింత మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.పాలకవర్గ సభ్యులు ఈ కార్యక్రమంపై సంతోషం వ్యక్తం చేశారు.గ్రామాన్ని శుభ్రంగా ఉంచేందుకు ప్రజలు కూడా సహకరించాలని కోరారు.

## మహిళా బిల్లుకు వ్యతిరేకం

### ఇండియా కూటమి మహిళలపై యుద్ధం ప్రకటించింది

### బిజెపి పత్తికొండ నియోజకవర్గ నాయకుడు తుగ్గలి నవీన్ రెడ్డి



**తుగ్గలి ఏప్రిల్ 18 (వజ్ర భారతి న్యూస్) :** మహిళల సాధికారత కోసం దేశం మొత్తం ఎదురు చూస్తున్న కీలకమైన మహిళా బిల్లును వ్యతిరేకిస్తూ ఇండియా కూటమి ప్రవర్తిస్తున్న తీరు పూర్తిగా దురదృష్టకరం మాత్రమే కాదు -- ఇది వారి ద్వంద్వ వైఖరికి ప్రత్యక్ష సాక్ష్యం.మహిళల హక్కులు, సమానత్వం అంటూ ప్రజల ముందుకు వచ్చి పెద్ద పెద్ద మాటలు చెప్పే నాయకులు, అసలు మహిళలకు 33% ప్రాతినిధ్యం కల్పించే చట్టం వస్తే మాత్రం వెనక్కి తగ్గడం వారి నిజమైన ఉద్దేశ్యాన్ని బయటపెడుతోంది. ఇది రాజకీయ కపటత్వానికి పరాకాష్ట.ఈ బిల్లును వ్యతిరేకించడం అంటే కేవలం ఒక చట్టాన్ని అడ్డుకోవడం కాదు -- దేశంలోని కోట్లాది మహిళల ఆశయాలను అణచివేయడమే. మహిళలు ఎదగకుండా అడ్డుకోవాలనే సంకుచిత మనస్తత్వం ఉన్నవారే ఈ నిర్ణయాలు తీసుకుంటున్నారు.ఇండియా కూటమి నాయకులు మహిళల గురించి మాట్లాడే నైతిక హక్కును కోల్పోయారు. మాటల్లో మహిళా సాధికారత, ఆచరణలో మహిళలకు అడ్డంకులు -- ఇదే వారి నిజమైన స్వరూపం.దేశంలోని ప్రతి మహిళ ఈ విషయాన్ని గమనిస్తోంది. సమయం వచ్చినప్పుడు మహిళల తీర్పు ఎంత గట్టిగా ఉంటుందో ఇండియా కూటమి గుర్తుంచుకోవాలి.మహిళల గౌరవం, హక్కులు, సమాన అవకాశాల కోసం మేము ఎప్పుడూ కట్టుబడి ఉంటాం. మహిళా బిల్లుకు మా పూర్తి మద్దతు కొనసాగుతుంది. ఎలాంటి అడ్డంకులు వచ్చినా వెనక్కి తగ్గేది లేదు.

## అన్నవరంలో శ్రీ సత్యనారాయణ స్వామి ప్రాకార సేవ

**అన్నవరం వజ్రభారతి ప్రతినిధి. ముఖే. వీరబాబు ఏప్రిల్ :-18:** కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి సన్నిధిలో శనివారం స్వామి అమ్మవార్ల తిరుచి సేవా ఘనంగా నిర్వహించారు ముందుగా స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను ఆలయ అర్చకులు సుందరంగా అలంకరించి తిరుచి వాహనంపై ఆశీస్సులు గావించి వేద పండితుల మంత్రోచ్చారణ మంగళ వాయిద్యాల నడుమ తూర్పు రాజగోపురం చుట్టూ ప్రదర్శన గావించారు తిరుచి సేవా కార్యక్రమంలో ఆలయ నిర్వహణ అధికారి వేద పండితులు ఆలయ అర్చకులు అధిక సంఖ్యలో భక్తులు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు



## బడి నుంచి పొలంబడి-ప్రకృతి వ్యవసాయంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం..





**కోటనందూరు, ఏప్రియల్ 18, వజ్రభారతి:** కాకినాడ జిల్లా, కోటనందూరులో బడి నుంచి పొలంబడి విద్యార్థులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ జికెఎస్ఎస్ అప్పారావు ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు ప్రకృతి వ్యవసాయం, ప్రకృతి వనాలు మరియు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయం రేపటి తరాల మనుగడకు అత్యంత ముఖ్యమని తెలియజేస్తూ, విద్యార్థులను జగన్నాథపురం గ్రామంలోని ఎఫ్ఎం టి యర్ర భవానీ గారి ఏటీఎం మోడల్ ఫీల్డ్‌కు తీసుకెళ్లారు. అక్కడ ఆకుకూరలు, కూరగాయలు, వాటి రకాలు మరియు వాటిలో ఉన్న పోషక విలువలపై ప్రత్యక్షంగా వివరణ ఇచ్చారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఆహారం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని వివరించారు. అదేవిధంగా ద్రవ జీవామృతం తయారీ విధానం మరియు భూమి నుంచి మొక్కలకు పోషకాలు అందించడంలో దాని ప్రాముఖ్యతను వివరించారు.అలాగే పి ఎం డి ఎస్ సీడ్ పెల్లెటైజేషన్ విధానం రైతులకు ఉపయోగకరమని తెలియజేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎఫ్ఎమ్టీలుల, టి ఐపిఆర్ఎస్ మరియు జెండర్ ఇంటెన్స్ నాగలక్ష్మి పాల్గొన్నారు.

## భూగర్భ జలాల పెంపే లక్ష్యం జలధార-జలహారతి కార్యక్రమంలో కలెక్టర్ వెట్రిసెల్వి పిలుపు



**దెందులూరు (వజ్ర భారతి):** ఏలూరు జిల్లా ఇంచార్జ్ ఏప్రిల్ 18: భవిష్యత్తు తరాలకు నీటి కొరత లేకుండా భూగర్భ జలాలను పెంచేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. దెందులూరు మండలం గాలాయిగూడెం గ్రామంలో శనివారం నిర్వహించిన జలధార–జలహారతి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.రూ. 4.21 లక్షల వ్యయంతో బాబుగారు చెరువు నుండి వెంకయ్యపుంత వరకు ఒక కిలోమీటరు ఫీడర్ ఛానల్ తవ్వకాల పనులను కలెక్టర్ పరిశీలించారు. పార చేతబట్టి మట్టిపూడికను స్వయంగా తొలగించి, మట్టితట్టలను ఉపాధి హామీ శ్రామికులకు అందజేస్తూ సుమారు 90 నిమిషాల పాటు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు, రైతులు, శ్రామికులకు జోష్ నింపారు.ఉపాధి హామీ శ్రామికులతో మాట్లాడిన కలెక్టర్, రోజుకు రూ. 307 కంటే తక్కువ కాకుండా వేతనం పొందాలని సూచించారు. వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం భూగర్భ జలాల పెంపు, నీటి భద్రత బలోపేతం, ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందించడమే లక్ష్యంగా జలధార–జలహారతి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. 100 రోజుల యాక్షన్ ప్లాన్ ద్వారా ఉపాధి హామీ నిధులను అనుసంధానిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో పైప్డ్ వాటర్ సప్లైపై దృష్టి సారిస్తున్నామని చెప్పారు.చెరువులు, చెక్‌డ్యాంలు మరమ్మతులు, వర్షపు నీటి నిల్వలపై ప్రత్యేక దృష్టి పెట్టామని, ప్రజలు–రైతులు భాగస్వాములుగా మారి దీన్ని ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. జలవనరుల సంరక్షణతో పాటు గ్రామాల్లో తాగునీటి ఎద్దడిని నివారించడం ప్రధాన లక్ష్యమని వివరించారు.జిల్లాలో చేపట్టిన పనులను నిర్దేశిత గడువులో నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. పనులపై నాణ్యతా బృందాలతో తనిఖీలు జరుగుతాయని, లోపాలు ఉంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎండ తీవ్రత దృష్ట్యా శ్రామికులకు చల్లటి తాగునీరు, నీడ కోసం పందిర్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దారు బి. సుమతి, ఎంపిడీవో కె. వీరప్రతాప్, ఏపీవో పి. ఫాతిమా ప్రసన్న, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ జి. దుర్గాప్రసాద్, ఇతర అధికారులు, గ్రామ నాయకులు, రైతులు, శ్రామికులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలు సంభవించకుండా ఖచ్చితమైన భద్రతా ప్రమాణాలు పాటించడం అత్యంత అవసరం





**భీమవరం: వజ్రభారతి, ఏప్రిల్ 18:** అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా శనివారం భీమవరం పట్టణంలోని హాస్పిటల్ ప్రాంగణంలో నిర్వహించిన అగ్ని ప్రమాదాల నివారణ అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భీమవరం పరిధిలోని వివిధ ఆసుపత్రులకు చెందిన వైద్య సిబ్బంది, భద్రతా సిబ్బంది, అగ్నిమాపక శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహించడం ద్వారా ప్రజల్లో అగ్ని ప్రమాదాలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యమన్నారు. ఈ నెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఈ వారోత్సవాల సందర్భంగా జిల్లావ్యాప్తంగా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. అగ్ని ప్రమాదాలు ఎప్పుడైనా, ఎక్కడైనా సంభవించే అవకాశముండటంతో ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత అవసరమన్నారు. ప్రతి సంస్థలో అగ్నిమాపక పరికరాలు సక్రమంగా పనిచేసేలా తరచుగా తనిఖీలు, నిర్వహణ (మెయింటెనెన్స్) చేయాలని సూచించారు. కోవిడ్ సమయంలో విజయవాడలో జరిగిన అగ్ని ప్రమాదంలో జరిగిన ప్రాణనష్టం ఉదాహరణగా తీసుకుని, అలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా ఫైర్ పంప్ హౌస్‌ను కలెక్టర్ పరిశీలించి, అక్కడ ఉన్న పరికరాల పనితీరును అగ్నిమాపక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అగ్నిమాపక సిబ్బంది గృహాలు, ఆసుపత్రులు వంటి ప్రదేశాల్లో అగ్ని ప్రమాదాలు ఏర్పడే ప్రధాన కారణాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితుల్లో పాటించాల్సిన భద్రతా చర్యలను సవివరంగా వివరించారు. అగ్ని ప్రమాదాల సమయంలో ఎలా స్పందించాలి అనే విషయంపై ఫైర్ డెమోలు, వాటర్ డెమోలు నిర్వహించి పాల్గొన్న వారికి ప్రాయోగికంగా అవగాహన కల్పించారు. ముఖ్యంగా వంటగ్యాస్ సిలిండర్ లీకేజీ వల్ల మంటలు చెలరేగినప్పుడు వాటిని ఎలా నియంత్రించాలి అనే అంశంపై ప్రత్యక్ష ప్రదర్శన ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వయంగా గ్యాస్ లీకేజీ వల్ల ఏర్పడిన మంటలను నియంత్రించి, సిబ్బందికి ధైర్యం మరియు చైతన్యం కల్పించారు. అనంతరం అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు రూపొందించిన గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా అగ్నిమాపక అధికారి బి.శ్రీనివాస రావు, సహాయ అగ్నిమాపక అధికారి కె.శ్రీనివాసరావు, భీమవరం పట్టణంలోని వివిధ ఆసుపత్రుల వైద్య సిబ్బంది, భద్రతా సిబ్బంది, జిల్లా అగ్నిమాపక కేంద్ర సిబ్బంది మరియు ఇతరులు పాల్గొన్నారు.

## దళితుల కమ్యూనిటీ స్థలం కబ్జా ను అడ్డుకున్న వైనం

**తాళ్లపూడి, వజ్ర భారతి ఏప్రిల్ 18:** తాళ్లపూడి మండలం పైడిమెట్ట గ్రామానికి చెందిన దళితుల కమ్యూనిటీ హాల్ స్థలాన్ని సమీపం లో ఉన్న వ్యక్తి అన్యాక్రాంతం చేస్తున్న సంఘటనపై జగ్జీవన్ సమైక్య సభ్యులు అప్రమత్తమై అడ్డుకున్నారు. క్షణాల్లో సభ్యులు హాజరై కమ్యూనిటీ స్థలాన్ని కాపాడుకునే నేపథ్యం లో సరిహద్దులు నిర్ణయించుకుని కట్టడి చేసుకున్నారు. మరో సారి కమ్యూనిటీ స్థలం కబ్జాకి పాల్పడితే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళతామని హెచ్చరించారు. వివాహలు, పండుగలు, శుభకార్యాలు మరియు ఇతర సామాజిక కార్య క్రమాలు నిర్వహించు కోవడానికి దళితులకు కమ్యూనిటీ హాల్ వినియోగించు కుంటామని సంఘ సభ్యులు వెల్లడిస్తున్నారు. తాళ్లపూడి మండలం, పైడిమెట్ట దళిత కమ్యూనిటీ హాల్ ప్రాంతం కు గతం నుండి ఎన్నో సమస్యలు ఎదుర వుతున్నాయని అన్నారు. పైడిమెట్ట జగ్గజీవన్ సమైక్య సంఘం సభ్యులు, గ్రామ మాదిగ పెద్దలు ఏకమై అన్యాక్రాంతన్ని అడ్డుకుని మాదిగ కమ్యూనిటీ హాల్ చుట్టూ పెన్సింగ్ ఏర్పాటు చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పైడిమెట్ట గ్రామ పెద్దలు, జగ్గజీవన్ సమైఖ్య సభ్యులు, మాదిగ యువత పాల్గొన్నారు.





# అగ్ని ప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా విపత్తు స్పందన మరియు అగ్నిమాపక అధికారి బి.శ్రీనివాస రావు**



**భీమవరం: వజ్రభారతి, ఏప్రిల్ 18:** అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా భీమవరం అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో ఐదవ రోజు శనివారం కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. జిల్లా విపత్తు స్పందన మరియు అగ్నిమాపక అధికారి బి.శ్రీనివాస రావు మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా భీమవరం దిరుసుమర్రు రోడ్డులో ఉన్న అశ్విని ఫిషరీస్ ప్రైవేట్ లిమిటెడ్ సీ ఫుడ్ కంపెనీలో సిబ్బంది మరియు భద్రతా సిబ్బందికి అగ్ని ప్రమాదాల నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పరిశ్రమల్లో జరిగే అగ్ని ప్రమాదాల కారణాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితుల్లో పాటించాల్సిన భద్రతా నియమాలు వంటి అంశాలపై సవివరంగా వివరించారు. అలాగే, అగ్నిమాపక కార్యకలాపాల్లో వినియోగించే బ్రీతింగ్ అపరేటస్ (దీూ వాజు) ను ఎలా ఉపయోగించాలి అనే అంశంపై ప్రాక్టికల్ డెమో ద్వారా అవగాహన కల్పించారు. అగ్నిప్రమాదాల సమయంలో చేపట్టే చర్యలను స్పష్టంగా తెలియజేయడానికి ఫైర్ డెమోలు, వాటర్ డెమోలు నిర్వహించారు. ఈ ప్రదర్శనలు సిబ్బందిలో భద్రతాపై చైతన్యం పెంచడంలో కీలకంగా నిలిచాయి. అగ్నిమాపక శాఖ ప్రజల భద్రత కోసం ఇలాంటి అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తుందని తెలిపారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించే కరపత్రాలు పంపిణీ చేయడంతో పాటు గోడ పత్రికలను సంస్థ పరిసరాల్లో అంటించారు. ఈ కార్యక్రమంలో సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి కె.శ్రీనివాసరావు మరియు భీమవరం అగ్నిమాపక కేంద్ర సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు.

# ప్రతి శిశు మరణం ఆ కుటుంబానికి తీరని నష్టం

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ జి.గీతాబాయి**



**భీమవరం: వజ్రభారతి, ఏప్రిల్ 18:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో మాతృ మరణాలు మరియు శిశు మరణాల నివారణకు సంబంధించి కీలక చర్యలలో భాగంగా, శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ జి.గీతాబాయి అధ్యక్షతన మాతృ అండ్ శిశు మరణాల సబ్ కమిటీ అంతర్గత సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో మార్చి 2026 నెలలో నమోదైన 5 (0--5 సంవత్సరాలు) శిశు మరణాలపై సవివరంగా చర్చించబడింది. ప్రతి మరణానికి సంబంధించిన కారణాలను లోతుగా విశ్లేషిస్తూ, వైద్యపరమైన అంశాలు, ప్రసూతి సమయంలో తీసుకున్న జాగ్రత్తలు, శిశు సంరక్షణ విధానాలు, పోషణ స్థితి, టీకాల అమలు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, పర్యవేక్షకులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు అంగన్వాడీ కార్యకర్తలతో కలిసి కేస్ వారీగా విశ్లేషణ జరిపి, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు నివారించడానికి తీసుకోవాల్సిన చర్యలపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వబడినాయి. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ గీతాబాయి మాట్లాడుతూ, ప్రతి శిశు మరణం ఆ కుటుంబానికి తీరని నష్టం అని పేర్కొంటూ, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని స్థాయిల్లో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గర్భిణీలకు సమయానుకూల పరీక్షలు, సురక్షిత ప్రసవాలు, జననం అనంతరం శిశు సంరక్షణ, పోషణ, టీకాలు వంటి అంశాలలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని ఆమె స్పష్టం చేశారు. జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ దేవ సుధా లక్ష్మీ టీకాల ప్రాముఖ్యతను వివరించి, ప్రతి శిశువుకు సమయానికి పూర్తి టీకాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ పి.సూర్య నారాయణ రిఫరల్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని తెలియజేశారు. చిన్న పిల్లల వ్యాధి నిపుణులు డాక్టర్ ప్రవీణ్ శిశు ఆరోగ్యంపై తల్లిదండ్రులకు అవగాహన పెంపొందించడం అత్యవసరమని సూచించారు. డీపీఎంవో డాక్టర్ రత్న కిశోర్, మహిళా శిశు సంక్షేమ ప్రాజెక్టు డైరెక్టర్ డి. శ్రీ లక్ష్మీ, డీపిహెచ్ఎన్ఓ వెంకటరత్నం, తదితరులు కూడా తమ అభిప్రాయాలు తెలియజేస్తూ, ఫీల్డ్ స్థాయిలో సేవల నాణ్యతను మెరుగుపరచడం ద్వారా మాతృ మరియు శిశు మరణాలను తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా స్థాయి అధికారులు, వైద్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు మరియు ఇతర సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకంలో చేపట్టే పనులు ప్రజలకు ప్రయోజనం కలిగేలా ఉండాలి





**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి:** పోడూరు: వజ్రభారతి ప్రతినిధి కొట్టి రామం. ఏప్రిల్ 18. ఉపాధి హామీ పథకంలో చేపట్టే పనులు ప్రజలకు ప్రయోజనం కలిగేలా ఉండాలని అటువంటి పనులు చేపట్టేలా ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు. పోడూరు మండలంలోని పెనుమదం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో జలధార – జలహారతి" పేరిట చేపట్టిన అప్పి చెరువు మంచినీటి చెరువు త్రవ్వకం పనులకు శనివారం జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అప్పి చెరువులో జరుగుతున్న పూడికతీత పనులను పరిశీలించిన కలెక్టర్, పనుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేశారు. చెరువులో పేరుకుపోయిన మట్టిని తొలగించడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యం గణనీయంగా పెరుగుతుందని, దీని వల్ల భవిష్యత్తులో త్రాగునీటి అవసరాలు తీర్చడంలో సహకారం లభించడమే కాకుండా భూగర్భ జలాల స్థాయి కూడా మెరుగుపడుతుందని అధికారులు వివరించారు. ఈ చర్యలపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, తమ త్రాగునీటి పరిస్థితులు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం పెనుమదం లోని సంపద తయారీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. అక్కడ కొనసాగుతున్న వర్మీ కంపోస్ట్ తయారీ కార్యకలాపాలను పరిశీలించారు. గుర్రపు డెక్క ద్వారా వర్మి కంపోస్ట్ తయారీతో డ్వాక్రా మహిళలకు అదనపు ఆదాయం చేకూరుతుందన్నారు. సహజ ఎరువుల తయారీకి వినియోగించే యంత్రాన్ని ప్రారంభించి, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. ముఖ్యంగా గుర్రపు డెక్కను వినియోగిస్తూ వర్మీ కంపోస్ట్ తయారు చేయడం ఒక నవీన విధానంగా నిలుస్తోందని, కటింగ్ మిషన్ ద్వారా డెక్కను చిన్న ముక్కలుగా చేసి వర్మీ ప్రక్రియలో ఉపయోగించడం వల్ల నాణ్యమైన సేంద్రియ ఎరువులు ఉత్పత్తి అవుతున్నాయని తెలిపారు. డ్వాక్రా మహిళలు ఈ వర్మీ కంపోస్ట్ తయారీలో చురుకుగా పాల్గొనడం ద్వారా వారికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని, ఇది గ్రామీణ ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతున్నదని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రాంతాల ఆర్థిక స్థితిని బలోపేతం చేసే ముఖ్యమైన సాధనమని తెలిపారు. గ్రామీణ కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ జీవనోపాధిని మెరుగుపరచుకోవాలని సూచించారు. పెనుమదం గ్రామంలో చేపడుతున్న పనులు గ్రామాభివృద్ధికి దోహదపడటంతో పాటు, ప్రజలకు స్థిరమైన ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నాయని అన్నారు. పనులను నాణ్యతతో, నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పనుల అమలులో పారదర్శకత, సమర్థత పాటించాలని, చెరువు పూడికతీత, వర్మీ కంపోస్ట్ తయారీ వంటి కార్యక్రమాలు పర్యావరణ పరిరక్షణతో పాటు సేంద్రియ వ్యవసాయానికి ప్రోత్సాహాన్ని అందిస్తున్నాయని తెలిపారు. ఉపాధి హామీ కూలీలను ప్రోత్సహిస్తూ జిల్లా కలెక్టర్ స్వయంగా పలుగు పట్టి త్రవ్వడంతోపాటు, మట్టి తట్టను కూడా ఎత్తి వారి తలపై ఉంచడం జరిగింది. ఉపాధి కూలీలతో కొద్ది సమయం ముచ్చటిస్తూ అర్హులందరికీ పని లభిస్తుందని, పనులకు లోటు లేదని, నాణ్యమైన పనులు చేపట్టాలని సూచించారు. అనంతరం కూలీలకు స్వయంగా మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దాసిరాజు, డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ డా. కెసిహెచ్ అప్పారావు, ఏపీడీ జీవికె మల్లికార్జునరావు, తహసిల్దార్ ఎస్.ఎం.ఫాజిల్, ఎంపీడీవో బి. మంగ కుమారి, సర్పంచ్ తానేటి బాబురావు, నీటి సంఘం అధ్యక్షులు దేవరపు దొరబాబు, మండల స్వర్ణ గ్రామం అధికారి డి. శ్రీనివాసరావు, పంచాయతీ సెక్రటరీ ఎన్. సుధారాణి, సొసైటీ అధ్యక్షులు కడలి ఆంజనేయులు, స్థానిక దేవాలయం కమిటీ చైర్మన్ తంగేళ్ల సత్యనారాయణతో పాటు మండల మరియు గ్రామ స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు పోలీసులు గట్టిగా పని చేయాలి

- విజిబుల్ పోలీసింగ్‌తో పాటు స్మార్ట్ పోలీసింగ్ చేపట్టాలి
- రౌడీ షీటర్లు పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా పెట్టండి
- జిల్లాలో చోరీలు చైన్ స్నాచింగ్‌లను పూర్తిగా అరికట్టాలి
- జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ ఐపీఎస్

పుట్టపర్తి,వజ్ర భారతి (సత్యసాయి జిల్లా ప్రతినిధి)ఏప్రిల్ 18:-జిల్లాలో నేరాలతో పాటు చోరీల నియంత్రణకు ప్రతి పోలీస్ అధికారి బాధ్యతగా పని చేసి, ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని, శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఐపీఎస్ అధికారులను ఆదేశించారు.

శనివారం పుట్టపర్తి సాయి ఆరామంలో నిర్వహించిన జిల్లా స్థాయి నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.... తరచూ నేరాలకు పాల్పడే వ్యక్తులు,రౌడీ షీటర్లు,పాత నేరస్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమాజానికి హానికరంగా మారిన వ్యక్తులపై పీడీ యాక్ట్ అమలు చేయాలని,చోరీలు,చైన్ స్నాచింగ్‌లు,మిస్సింగ్ కేసులు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు.

**వివిధ కేసులపై సమీక్ష**

గ్రేవ్ యూ ఐ,మహిళా నేరాలు, పోక్సో కేసులు,మిస్సింగ్ కేసు ఎన్డీపీఎస్ కేసులు,హత్యలు, చోరీలు,రోడ్డు ప్రమాదాలు,సోషల్ మీడియా ద్వారా జరిగే నేరాలు, పెండింగ్ కేసులు,ముద్దాయిల అరెస్టులపై ఎస్పీ విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. ప్రతి పోలీస్ స్టేషన్ వారీగా కేసుల పురోగతిని అడిగి తెలుసుకుని,ఎక్కువ కాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ముద్దాయిల అరెస్టు పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేకంగా ఆరా తీశారు.

**క్రైమ్ రేట్ తగ్గించడమే లక్ష్యం**

జిల్లాలో మహిళా నేరాలు, చిన్నారులపై నేరాలు,ప్రాపర్టీ నేరాలు,చోరీలు,చైన్ స్నాచింగ్‌లు, గొడవలు,రోడ్డు ప్రమాదాలు, గంజాయి రవాణా,రౌడీ షీటర్లు, పాత నేరస్తులు,వైట్ కాలర్ మోసాలు వంటి అంశాలపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టాలని జిల్లా ఎస్పీ సూచించారు. గతంలో నమోదైన కేసులు,ముఖ్యంగా ఆరు



నెలల్లో పెరిగిన కేసులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ప్రతిరోజూ హైవేలపై పెట్రోలింగ్ నిర్వహించాలని,రాత్రిపూట బీట్ సిస్టమ్‌ను పక్కాగా అమలు చేయాలని సూచించారు. చోరీ కేసులు జరిగిన వెంటనే వాటిని చేదించాలన్నారు. పాత నేరస్తుల ఇళ్లకు వెళ్లి వారి ప్రవర్తనను పరిశీలించాలని,రౌడీ షీటర్లపై నిరంతర నిఘా ఉంచాలని,రౌడీ షీట్లు తొలగించిన వారు తిరిగి నేరాలకు పాల్పడితే వెంటనే షీట్లు రీఓపెన్ చేయాలని ఆదేశించారు. జిల్లాలో కొత్తగా సంచరిస్తున్న అనుమానాస్పద వ్యక్తులపై కూడా ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. స్మార్ట్ పోలీసింగ్ తో పాటు విజిబుల్ పోలీసింగ్ చేపట్టి ఓపెన్ డ్రింకింగ్,డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం నిర్వహించాలని తెలిపారు. దీంతో నేరాలు సంఖ్య తగ్గే అవకాశం ఉంటుందన్నారు. చిన్నచిన్న నేరాలకు పాల్పడే వారితో పాటు పాత నేరస్తులపై కూడా దృష్టి సారించాలని,ప్రధానమైన ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. సైబర్ నేరాలు, మహిళా భద్రత,మాదకద్రవ్యాల దుర్వినియోగం వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

**ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులకు,సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేసిన జిల్లా ఎస్పీ..**



వివిధ కేసుల చేదనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గోరంట్ల సీఐ శేఖర్,పరిగి ఎస్ఐ రంగడు,సోషల్ మీడియా ఒ సైబర్ క్రైమ్ సీఐ గోపీనాథ్ రెడ్డి,సోమందేపల్లి,సికె పల్లి ఎస్ఐలు సుధాకర్ యాదవ్, సత్యనారాయణ,ఐటీ కోర్ ఇన్‌చార్జ్ సుదర్శన్ రెడ్డి, కానిస్టేబుళ్లు సురేష్ బాబు,రాజేష్, రాజ్‌కుమార్,అలాగే క్రైమ్ ఇన్వెస్టిగేషన్‌లో ప్రతిభ చూపిన ఓడి చెరువు పోలీస్ స్టేషన్ కు సంబదించిన లోకేశ్వర్,కరుణాకర్ రెడ్డి,జిల్లా ఎస్పీ గారు క్యాష్ అవార్డులు,ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. "ప్రతి పోలీస్ అధికారి తన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తేనే పోలీస్ శాఖ గౌరవం పెరుగుతుందని జిల్లా ఎస్పీ ప్రేరణనిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు,అడిషనల్ ఎస్పీ అంకిత సురాన ఐపీఎస్, డీఎస్పీలు మహేష్,నర్సింగప్ప, శివనారాయణ స్వామి,ఏఆర్ డీఎస్పీ,శ్రీనివాసులు,ఎస్బీ సిఐ వెంకటేశ్వర్లు,డీసీఆర్‌బీ సీఐ నరేందర్ రెడ్డి,డీటీఆర్‌బీ సీఐ లక్ష్మీకాంత్ రెడ్డి,సీఐ ఇస్మాయిల్, ఇతర సీఐలు, శ్రీఎస్ఐలు డీపీవో అధికారులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బోట్ మేన్ సొసైటీ రీచ్ లో అక్రమ బాట నిర్మాణాన్ని అడ్డుకున్న అధికారులు

**తాళ్లపూడి, వజ్ర భారతి ఏప్రిల్ 18:** తాళ్లపూడి మండలం తాడిపూడి లో గల బోట్ మెన్ సొసైటీ రీచ్ పరిధిలో అనుమతులు లేకుండా నదిలోకి చట్రూ తో బాట వెయ్యటాన్ని మైన్స్ ఏ.డి ఫణి భూషణ్ రెడ్డి అడ్డుకున్నారు. బాట వేస్తున్న మెషీన్స్ ను లారీ ని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు లారీని తహసిల్దార్ కార్యాలయానికి తరలించారు. ఈ నేపథ్యం లోనే తాడిపూడి లో ని మరొక రీచ్ లో కూడా ఇటీవల అనుమతులు లేకుండా బాట వేసిన సంఘటన కూడా వెలుగు లోకి వచ్చింది. దానిపై అధికారులు చర్యలు ఎందుకు తీసుకోలేదన్న అనుమానాలు వ్యక్త మవుతున్నాయి. తాడిపూడి పరిధిలో ఎన్ని ఓపెన్ రీచ్ లున్నాయి? ఎన్ని బోట్ మేన్ సొసైటీ రీచ్ లు ఎన్ని? వున్నాయన్నది అధికారులు తేట తెల్లం చేయాల్సి ఉంది.






## స్వీయ గృహ గణనలో ఖచ్చితమైన సమాచారం సమర్పించాలి

### భీమవరం తహసిల్దార్ రావి రాంబాబు

**భీమవరం, వజ్రభారతి, ఏప్రిల్ 18:** ప్రతిఒక్కరూ స్వీయ జనగణనలో భాగస్వాములు కావడం వల్ల ఖచ్చితమైన, దోష రహిత సమాచారం వస్తుందని భీమవరం తాహసీల్దార్ మరియు భీమవరం రూరల్ సెన్సెస్ ఆఫీసర్ రావి రాంబాబు అన్నారు. గృహ గణన ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు 3వ స్పెల్ శిక్షణ కార్యక్రమాన్ని భీమవరంలోని మండల పరిషత్ కార్యాలయ మీటింగ్ హాల్లో శనివారం ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి దశలో జరిగే గృహ గణనలో సిబ్బంది సెన్సస్ పై పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకోవాలని సూచించారు. సమర్థంగా, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ పారదర్శక సమాచారాన్ని సేకరించాలని తెలియజేశారు. ఈ నెల 30వ తేదీ వరకు స్వీయ గృహ గణనకు కేంద్ర ప్రభుత్వం వీలు కల్పించిందని,ప్రజలు తమ వివరాలను హెచ్ టీటీపీఎస్:ఎస్ఈ. సీఈఎన్ఎస్ యూఎస్.జీఓవీ.ఇన్ పోర్టల్లో నమోదు చేయాలని కోరారు.34 అంశాలకు సంబంధించిన సమాచారం ఇచ్చిన అనంతరం 11 అంకెల విశిష్ట సంఖ్య (ఎస్ఈఐడీ) జనరేట్ అవుతుందని, త్వరలో ఇంటింటా సర్వేకు ఎన్యూమరేటర్ వచ్చినప్పుడు ఎస్ఈఐడీ చూపిస్తే డేటా పరిశీలన, ధ్రువీకరణ పూర్తవుతుందని తెలిపారు. ఈ ట్రైనింగ్ కార్యక్రమానికి శిక్షకులు గా భీమవరం మండల ఉపాధ్యాయులు రమణ, రాజారమేష్ వ్యవహరించారు. వారు మొదటి రోజు శిక్షణలో జనాభా గణన నిర్వహణ యొక్క ఉద్దేశాన్ని, గృహ గణన సిబ్బంది యొక్క విధులను , స్వీయ గణన గురించి పూర్తిగా అవగాహన కల్పించారు.

## వైశాఖ మాసం రామలింగేశ్వర స్వామి దర్శన భాగ్యం




**పెనుమంత్ర,వజ్రభారతి, ఏప్రిల్, 18:** పెనుమంత్ర మండల నత్తా రామేశ్వరం గ్రామంలో శ్రీ రామేశ్వర స్వామి ఆలయంలో ఉన్న, శ్రీ రామలింగేశ్వర స్వామి దర్శనం కోసం, ఆలయ పాలకవర్గం, ఈనెల 18 నుంచి మే నెల 15 వరకు భక్తుల దర్శనం కోసం ఏర్పాటు చేశారు. వైశాఖమాసం సందర్భంగాగోస్తానది లో ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి 11నెలలు నీటి లో ను, 1నెల భక్తుల దర్శనార్థం స్వామి వారు ఉన్నారు . త్రిలింగ క్షేత్రంగా గా పిలవబడే శ్రీ రామేశ్వర స్వామి ఆలయం, ఒక నెలరోజుల పాటు భక్తులతో సందడిగా నెలకులనుంది. ఈ నెల 18న స్వామివారి ప్రత్యేక అలంకారంతో భక్తులకు, దర్శనమిచ్చారు. నది తీరంలో ఉన్న ఈ ఆలయమునకు ప్రత్యేక విశిష్టత ఉన్నది. ఈనెల 20న వైశాఖ సోమవారం, 27న వైశాక సోమవారం, మే 1న వైశాఖ పౌర్ణమి, మే 4న 11న వైశాఖ సోమవారం, 12న హనుమాన్ జయంతి,15న మాస శివరాత్రి సందర్భంగా స్వామివారి ప్రత్యేక దర్శనాలు ఉంటాయని, దేవస్థానం చైర్మన్ ద్వారంపూడి సుబ్బారెడ్డి, దేవస్థానం ఈవో పి.వేణుగోపాలరావు తెలిపారు. ఒక నెల రోజులు పాటు వైశాఖ మాసం సందర్భంగా భక్తుల దర్శనం కోసం అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.

## స్వచ్ఛ దివస్ సందర్భంగా చెత్త తొలగింపు- ఇంకుడు గుంటను శుభ్రపరిచిన అధికారులు.




**పెనుగొండ, వజ్రభారతి, ఏప్రిల్ 18:** స్వచ్ఛ ఆంధ్ర--స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పెనుగొండ ఎండిఓ కార్యాలయం వద్ద చెత్తతో నిండిపోయిన ఇంకుడు గుంటను స్థానిక అధికారులు శుభ్రపరిచారు. చాలా రోజులుగా చెత్త పేరుకుపోయి దుర్వాసనతో పాటు ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న ఈ గుంటను ప్రత్యేక చర్యలతో పూర్తిగా శుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది కలిసి పాల్గొని పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు. ప్రజలు కూడా తమ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా గ్రామాల్లో పరిశుభ్రత పెంపొందించడం లక్ష్యమని అధికారులు తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణకు, ముఖ్యంగా నదీ జలాల సంరక్షణకు ప్రతి పౌరుడు బాధ్యత వహించాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి






**నరసాపురం: వజ్రభారతి, ఏప్రిల్ 18:** ప్రతినెల మూడో శనివారం నిర్వహించే "స్వచ్ఛంద స్వర్ణాంధ్ర" కార్యక్రమాన్ని ఈ నెల "జలధార--జలహారతి" అనే థీమ్‌తో నరసాపురం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వశిష్ట గోదావరి నది ఒడ్డున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, నరసాపురం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలోనే వారు నదిలో పేరుకుపోయిన చెత్తను స్వయంగా తొలగించి, పర్యావరణ పరిరక్షణపై తమ బాధ్యతను చాటిచెప్పారు. అనంతరం నదీ పరివాహక ప్రాంతంలో మొక్కలను నాటడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించేందుకు చర్యలు చేపట్టారు.0 తరువాత వశిష్ట గోదావరి నది తీరంలో శాస్త్రోక్తంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొని గోదావరి మాతకు జలహారతి సమర్పించారు. కార్యక్రమంలో భాగంగా వై.ఎన్ కళాశాల, సూర్య కళాశాల విద్యార్థులు నిర్వహించిన "స్వచ్ఛ మానవహారం"లో పాల్గొని జిల్లా కలెక్టర్ అందరితో కలిసి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, జలహారతి అనేది భారతీయ సంస్కృతిలో వేల ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయం అని పేర్కొన్నారు. నదులు, భూమి, గాలి అని ప్రకృతి సంపదలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. "జలధార -- జలహారతి" కార్యక్రమం ద్వారా నదుల పరిరక్షణ, పర్యావరణ శుభ్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం లక్ష్యంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల భాగస్వామ్యం పెంపొందించి, నరసాపురం పట్టణాన్ని స్వచ్ఛంగా, సుందరంగా తీర్చిదిద్దే దిశగా ఆశాభావం వ్యక్తం చేశారు. నదుల్లో చెత్త, వ్యర్థాలు వేయడం ద్వారా వాటిని కలుషితం చేయకూడదని, వాటిని దేవతలుగా భావించి సంరక్షించాలన్నారు.విద్యార్థులు ఈ కార్యక్రమం ద్వారా నదుల ప్రాముఖ్యతను గ్రహించి సమాజంలో అవగాహన కల్పించాలని సూచించారు. నరసాపురం పట్టణాన్ని శుభ్రంగా ఉంచడం ప్రజల చేతుల్లోనే ఉందని, అధికారులు గత కొన్ని నెలలుగా చెత్త సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజలు తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి అందిస్తే మున్సిపాలిటీపై భారం 90% తగ్గుతుందని స్పష్టం చేశారు. శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ, పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం కేవలం అధికారుల బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి కర్తవ్యమని తెలిపారు. నదీ తీర ప్రాంతాల్లో చెత్త వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నరసాపురంలో డంపింగ్ సమస్య తీవ్రంగా ఉందని, గతంలో గోదావరి ఒడ్డున చెత్తను వేసేవారని గుర్తుచేశారు. ప్రస్తుతం జిల్లా యంత్రాంగం తాత్కాలిక పరిష్కారం అందించినప్పటికీ శాశ్వత పరిష్కారం కోసం చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వ్యర్థాలు అధికంగా కలిసిపోవడం వల్ల చెత్త నిర్వహణ కష్టతరమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు తడి--పొడి చెత్త వేరు చేయడం ద్వారా సమస్యను కొంతవరకు తగ్గించవచ్చని సూచించారు. పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా గోడపత్రికను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ఆవిష్కరించిన మాట్లాడుతూ, సమాజంలో పోషకాహారం ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కల్పించడం అత్యంత అవసరమని తెలిపారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు సరైన పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పోషణ అభియాన్ కార్యక్రమాల లక్ష్యం ప్రతి కుటుంబానికి సమతుల ఆహారం అందించడం, పోషకాహార లోపాలను తగ్గించడం అని చెప్పారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహార సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి పోషకాహారం కీలకమని, తల్లిదండ్రులు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు సమన్వయంతో పనిచేసి ప్రతి బాలుడికి సరైన పోషణ అందేలా చూడాలని కోరారు. పోషణ పక్వాడా కార్యక్రమాలు కేవలం ఒక వేడుకగా కాకుండా, ప్రతి ఇంటికి చేరే అవగాహన కార్యక్రమాలుగా కొనసాగాలని ఆకాంక్షించారు. ప్రజలు తమ ఆహారంలో పచ్చి కూరగాయలు, పండ్లు, ప్రోటీన్‌లతో కూడిన ఆహారం చేర్చుకోవాలని, జంక్ ఫుడ్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం ద్వారా సమాజం మొత్తం ఆరోగ్యవంతంగా మారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దాసిరాజు, తహసిల్దార్ ఐతం సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ ఆర్.వెంకట రమణారెడ్డి, ఎంపీడీవో ఎం.నాసరు రెడ్డి, ఏఎంసీ చైర్మన్ శ్రీమన్నారాయణ, మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పెద్దిరాజు, మత్స్యకార సంఘ అధ్యక్షులు మైల వసంతరావు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, టిడిపి నాయకులు పొత్తూరు రామరాజు, కొప్పటి రవీంద్ర, విద్యార్థులు, అంగన్వాడి కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రతిపక్షాలు వ్యతిరేకించడం దురదృష్టకారం: బీజేపీ మహిళా నాయకురాలు మాధవిలత

**పార్లమెంట్లో అడ్డుపడిన ప్రతిపక్షాల వారికీ బ్యాలెట్ తో బుద్ధి చెప్తాం...**

**బీజేపీ జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు కమ్మరి పద్మావతి.**

**మహిళాల ద్రోహి రాహుల్ గాంధీ. పట్టణ అధ్యక్షులు దయసాగర్**





**ఎమ్మిగనూరు ఏప్రిల్ 18, వజ్రభారతి ( కర్నూల్ జిల్లా ఇంచార్జి పద్మావతి ) :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్. మాధవ్ మరియు కర్నూల్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ ఆదేశాల మేరకు భారత దేశంలో మహిళల బిల్లును వ్యతిరేకించిన విపక్షాల తీరును ఖండిస్తూ, నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎమ్మిగనూరు పట్టణంలోని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు దయాసాగర్ ఆధ్వర్యంలో స్థానిక సోమప్ప సర్కిల్ నందు విపక్షాలపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టణ మహిళా నాయకురాలు మాధవి లత మరియు బీజేపీ పార్టీ కర్నూల్ జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు కమ్మరి పద్మావతిలు మాట్లాడుతూ, మహిళా రిజర్వేషన్ బిల్లుకు ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో, ఎమ్మిగనూరు పట్టణంలో భారతీయ జనతా పార్టీ తరపున నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, మహిళలకు రాజకీయాల్లో సముచిత స్థానం కల్పించేందుకు తీసుకువచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రతిపక్షాలు వ్యతిరేకించడం దురదృష్టకరమని విమర్శించారు. మహిళల అభివృద్ధి, సాధికారతకు ఇది ఒక చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు.ప్రతిపక్ష పార్టీలు మహిళల హక్కుల గురించి మాట్లాడుతూనే, వాస్తవానికి మహిళలకు న్యాయం చేసే చట్టాలకు అడ్డుపడటం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు.మహిళల శక్తివంతమైన భాగస్వామ్యం లేకుండా దేశ అభివృద్ధి సాధ్యం కాదని, అందుకే మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మినూరు మండల అధ్యక్షులు కురవబడే సాబ్ , పట్టణ ప్రధాన కార్యదర్శిలు చేనేత శివ, ఉప్పర రామ్ చరణ్ తేజ్, పట్టణ ఎస్సీ మోర్చా అధ్యక్షులు బాలాజీ, ప్రముఖ న్యాయవాది వడ్డే ఉరుకుందు , పట్టణ ఉపాధ్యక్షులు కాసిం నాయుడు , బీజేవైఎం ఉప్పర లోకేష్ కుమార్ శిల్పాయి ఎస్టేట్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు విష్ణుకుమార్, సీనియర్ నాయకులు బిఎన్ఎల్ నారాయణ, నాగరాజు యాదవ్ , నందవరం మండలం ప్రధాన కార్యదర్శి గువ్వల నారాయణ, కార్యకర్తలు వెల్డింగ్ వెంకటేష్ , పద్మశాలి మళ్లీ గాంధీ నగర్ అయ్యా, తదితరులు పాల్గొన్నారు.

# గూటాల పాఠశాలలో ఘనంగా డోనర్స్ డే కార్యక్రమం..

**90 మంది విద్యార్థులకు 70 వేల రూ,,**
**సహకారం అందించిన 40 మంది దాతలు..**

**పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్**



**పోలవరం ఏప్రిల్ 18( వజ్ర భారతి):** పోలవరం మండలం గూటాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ అధ్యక్షతన శనివారం డోనర్స్ డే మరియు యాన్యువల్ డే సెలబ్రేషన్స్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పోలవరం ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, మండల విద్యాశాఖ అధికారి -2 వి సూర్యనారాయణ మూర్తి,పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు కేవీ రాఘవన్, నాయకులు మైగాపుల దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. ఈ డోనర్స్ డే కార్యక్రమంలో భాగంగా సుమారు 40 మంది దాతలు 70 వేల రూపాయలను 90 మంది విద్యార్థులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, డాన్సులు పలువురు ఆకర్షించాయి.. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ ప్రభుత్వం మరియు డోనర్స్ సహకారంతో పాఠశాలలో చేసిన అభివృద్ధి వసతుల గురించి వివరించడం జరిగిందన్నారు. ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థుల విద్య లో పురోగతి, ప్రగతి గురించి వివరించారు. ఈ విద్యా సంవత్సరంలో 2కె రన్ లో జిల్లాస్థాయి మొదటి స్థానాన్ని అదేవిధంగా లీడర్షిప్ కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయిలో రెండు ప్రథమ స్థాయి స్థానాలను కైవసం చేసుకున్నామని, ఎన్ ఎం ఎం ఎస్ పరీక్షల్లో రెండు సీట్లు ప్రాథమికంగా సాధించామని వెల్లడించారు. అదేవిధంగా విద్యార్థుల అభివృద్ధికి సహకారం అందిస్తున్న డోనర్స్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ప్రతి విద్యార్థి విద్య పట్ల ఆసక్తిని కనబరచి తమ జీవితాలను బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలవరం ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, మండల విద్యాశాఖ అధికారి -2 వి సూర్యనారాయణ మూర్తి,పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు కేవీ రాఘవన్, నాయకులు మైగాపుల దుర్గాప్రసాద్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, విద్యా కమిటీ చైర్మన్ చిక్కిరెడ్డి అప్పన్న దొర, బిజెపి నాయకులు కరిబండి నాగరాజు, జనసేన మండల ప్రధాన కార్యదర్శి చీకట్ల సాయి కృష్ణమూర్తి, దాతలు ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు..



## మహిళల రిజర్వేషన్లులకు విపక్షాలు అడ్డుపడి తప్పు చేశాయి... ప్రధాన మంత్రి మోదీ

మహిళా రిజర్వేషన్లకు తాము కట్టుబడి ఉన్నామని స్పష్టం చేసిన ప్రధాని.

**వజ్రభారతి ఏప్రిల్ 17.:** మహిళలకు రిజర్వేషన్లు కల్పించే 131వ రాజ్యాంగ సవరణ బిల్లును వ్యతిరేకించి విపక్షాలు తప్పు చేశాయని ప్రధాని మోదీ అన్నారు. కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ, ఇతర విపక్షాలు మహిళల స్వప్నాన్ని చిదిమేశాయని విమర్శించారు. వారికి దేశం కంటే రాజకీయాలే ముఖ్యమని మండిపడ్డారు . మహిళా రిజర్వేషన్లకు తాము కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కు పాల్పడితే జైలు శిక్ష తప్పదు

### సిరిసిల్ల ఎస్పీ మహేష్

### 18 మందికి జైలు శిక్ష విధించిన సిరిసిల్ల కోర్టు

### మద్యం తాగి వాహనం నడిపితే భవిష్యత్తు అంధకారం



**రాజన్న సిరిసిల్ల వజ్రభారతి న్యూస్ రాష్ట్ర బ్యూరో (డా.ఏర్పుల శ్రీనివాస్):** సిరిసిల్ల జిల్లాలో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 20 మందిని పోలీసులు కోర్టులో హాజరుపరచగా, మేజిస్ట్రేట్ ప్రవీణ్ వారికి జైలు శిక్షలు భారీ జరిమానాలు విధిస్తూ తీర్పునిచ్చారు. వీరిలో 9 మందికి ఒక రోజు జైలు శిక్షతో పాటు రూ.4000 జరిమానా,ఏడుగురికి రెండు రోజుల జైలు శిక్షతో పాటు రూ.5000 జరిమానా,మరో ఇద్దరికి మూడు రోజుల జైలు శిక్షతో పాటు రూ.5000 జరిమానా విధించారు. మిగిలిన ఇద్దరికి ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ మహేష్ వెల్లడించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడమే లక్ష్యంగా పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎస్పీ తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, మీ నిర్లక్ష్యం వల్ల ఎదుటివారి కుటుంబాల్లో విషాదం నింపవద్దని ఆయన హెచ్చరించారు.డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడితే కేవలం జైలు శిక్షే కాకుండా, భవిష్యత్తులో ఉద్యోగ ప్రయత్నాల్లో పోలీస్ వెరిఫికేషన్ సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా తనిఖీలు కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

## నర్సాపూర్ మండల సమైక్య నందు ఉద్యం రిజిస్ట్రేషన్ పై మహిళలకు అవగాహన: ఏపిఎం సంగమేశ్వర్



**మెదక్ జిల్లా వజ్రభారతి న్యూస్ ఏప్రిల్18 జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (బి.మహేందర్):** మెదక్ జిల్లా నర్సాపూర్ తాలూకా కేంద్రంలో మండల సమైక్య డ్వాక్రా మహిళలకు ఉద్యం రిజిస్ట్రేషన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ సమావేశంలో ఏ పి ఎం సంగమేశ్వర్ మాట్లాడుతూ ఉద్యం రిజిస్ట్రేషన్ ఆవశ్యకత దాని ఉపయోగం గురించి, డ్వాక్రా మహిళలు చిన్న తరహా పరిశ్రమ ఏర్పాటు చేయాలంటే కంపల్సరిగా లబ్ధిదారులు ఉద్యశీ రిజిస్ట్రేషన్ లో నమోదయి ఉండాలి దీనికి కావాల్సిన పత్రాలు ఆధార్ కార్డు పాన్ కార్డు బ్యాంక్ అకౌంట్ నెంబరు బ్యాంక్ అకౌంట్కు అనుసంధానమైన మొబైల్ నెంబరు తప్పకుండా అవసరం మైక్రో ఎంటర్ప్రైజెస్ పరిశ్రమలకు ఏ చిన్న పరిశ్రమ కైనా జిల్లా పరిశ్రమల కేంద్రం ద్వారా సబ్సిడీ గురించి అవసరం ఉంటుంది, బ్యాంకు లబ్ధిదారులకు అప్పు ఇవ్వాలంటే తప్పనిసరిగా ఉద్యశీ రిజిస్ట్రేషన్ అయి ఉండాలి అని వివరించడం జరిగింది, ఈ శిక్షణ శిబిరంలో డ్వాక్రా మహిళలతో పాటు సీసీలు నర్సింలు నాగరాజు దేవి సింగ్ రవీందర్ ప్రవీణ అకౌంటెంట్ మల్లేశం, మండలం నుండి గ్రామ సంఘాల వివోఏలు అన్ని గ్రామ సంఘాల అధ్యక్షురాలు పాల్గొనడం జరిగింది.



## మనుషులంతా ఒక్కటే.. ప్రతీ ప్రాణిని ప్రేమించాలి





### అర్ధ మండల మాలధారణలో దుర్గ ప్రసాద్ స్వామి

### నియోజకవర్గ ప్రజలందరికీ హనుమ కృపాకటాక్షాలుంటాయి

### ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**భైంసా వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 18 జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని గణేష్ నగర్ మున్నూరు కాపు సంఘం నందు భైంసా మున్సిపల్ చైర్మన్ తుమోళ్ళ దత్తు ఆధ్వర్యంలో నిర్వహించబడిన హనుమాన్ దీక్ష పీఠాధిపతులు శ్రీ శ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ ఆధ్వర్యంలో అర్ధమండల హనుమాన్ స్వాముల మాలధారణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా దుర్గ ప్రసాద్ స్వామి మాట్లాడుతూ దీక్ష సమయాలలో, దీక్ష అనంతరం గాని కుల, మత విభేదాలు చూపించవద్దని మన హిందూ మతాన్ని ఆచరిస్తూనే, పర మతాలను కూడా గౌరవించాలని దీక్షా పరులకు తన ప్రవచనంలో పేర్కొన్నారు.ముధోల్ శాసనసభ్యులు శ్రీ పవార్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా హాజరై స్వామీజీ ఆశీర్వచనాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో హనుమాన్ స్వాములు, భక్తులు పాల్గొని హనుమాన్ స్వామి దీవెనలు పొందారు.

## రైతన్నలకు భరోసాగా మేముంటాం

### కుంటాల మాజీ ఎంపీపీ జీ.వి.రమణా రావు



**కుంటాల వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 18 జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** నిర్మల్ జిల్లా కుంటాల మండలం విటాపూర్ గ్రామంలో ఇటీవల సంభవించిన అగ్ని ప్రమాదంలో పలువురు రైతుల పంటలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ నేపథ్యంలో, కుంటాల మాజీ ఎంపీపీ జీ.వి.రమణారావు బాధిత రైతులను పరామర్శించి,నష్టపరిహారం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.విటాపూర్ గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో రాజశేఖర్, గంగయ్యకు చెందిన మొక్కజొన్న పంటతో పాటు సంతోష్ అనే రైతుకు చెందిన జొన్న పంట అగ్నికి ఆహుతైంది. దీంతో రైతులు తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటున్నారు.ఈ ఘటనపై స్పందించిన కుంటాల మాజీ ఎంపీపీ, బీజేపీ జిల్లా నాయకుడు జీ. వి. రమణారావు శనివారం ఘటనాస్థలాన్ని సందర్శించారు. దగ్ధమైన పంట పొలాలను పరిశీలించి, బాధిత రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.రైతులకు జరిగిన నష్టాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వారికి తగిన నష్టపరిహారం అందేలా కృషి చేస్తానని రమణారావు భరోసా ఇచ్చారు. ప్రభుత్వం వెంటనే సహాయం అందించి ఆదుకోవాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, ఉప సర్పంచులు, బీజేపీ నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. విటాపూర్, పెంచకల్ ఫాడ్ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై బాధిత రైతులకు మద్దతు తెలిపారు.

## జిన్నారం గ్రామంలో పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం

### అమీన్పూర్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సునీత రాజేశ్వర్ గౌడ్

**అమీన్పూర్ వజ్ర భారతి న్యూస్ ఏప్రిల్18 రాష్ట్ర బ్యూరో (డా.ఏర్పుల శ్రీనివాస్):** జిన్నారం మున్సిపల్ జిన్నారం గ్రామ కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి అమీన్పూర్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సునీత రాజేశ్వర్ గౌడ్ 150 బ్యాగుల సిమెంట్ అందజేయడం జరిగింది ఆలయ నిర్మాణాలకు ప్రతి ఒక్కరూ తోచిన సహకారం అందించాలని వారు అన్నారు వారికి జిన్నారం ఆలయ కమిటీ నాయకులు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపడం జరిగింది ఎల్లప్పుడూ అమ్మవారి కృపా కటాక్షం ఉండాలని అష్ట ఐశ్వర్యాలతో వెలుగొందాలని వారు అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, గోపగోని శ్రీనివాస్ గౌడ్ ఏర్పుల లింగం తోట నర్సింగ్ రావు బ్రహ్మాం దర్ గౌడ్ ఏర్పుల శేఖర్ వీరేష్ నిఖిల్ గౌడ్ ఏర్పుల భాస్కర్ కుమార్ దుర్గేష్ వెంకటేష్ అశోక్ ఎల్లయ్య సత్యనారాయణ తదితరులు పాల్గొని ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది



## మోడీ-ట్రంప్ విధానాలపై ఇందిరా పార్కులో యువజన కాంగ్రెస్ మహా గర్జన

### పటాన్చెరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల నవీన్ ముదిరాజ్

### సంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కురుమ నరేష్ యాదవ్



**హైదరాబాద్ వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 18 రాష్ట్ర బ్యూరో (డా.ఏర్పుల శ్రీనివాస్)::** హైదరాబాద్‌లోని ఇంద్రపార్క్ వద్ద తెలంగాణ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నా కార్యక్రమం ఉత్సాహభరితంగా, భారీ స్థాయిలో జరిగింది.దేశ ప్రజలకు అన్యాయం జరుగుతోందని ఆరోపిస్తూ, కేంద్ర ప్రభుత్వ విధానాలపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ ఈ ఆందోళన చేపట్టారు. ఈ మహాధర్నాకు తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి నేతృత్వం వహించగా, ముఖ్య అతిథిగా నేషనల్ ఇంచార్జ్ ఉదయభాను, తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఇన్చార్జ్ రోషిని కౌశల్ జస్వాల్ హాజరై కార్యక్రమానికి మరింత బలం చేకూర్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,మోడీ ప్రభుత్వం విదేశీ శక్తులతో చేతులు కలిపి దేశ ప్రజల ప్రయోజనాలను విస్మరిస్తోందని విమర్శించారు. యువత, రైతులు, కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా పాలన సాగిస్తోందని ఆరోపిస్తూ, ఈ విధానాలను అరికట్టేందుకు యువజన కాంగ్రెస్ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల నవీన్ ముదిరాజ్, సంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కురుమ నరేష్ యాదవ్, మైనారిటీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉమార్, గుమ్మడిదల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కాల రామ్ చందర్ గుప్తా, జనరల్ సెక్రటరీ సాయి చందర్, ఉపాధ్యక్షుడు మండల శ్రావణ్ కుమార్ గౌడ్, కో-ఆర్డినేటర్ పల్లపు ఉమా మహేష్, ఉపాధ్యక్షుడు ఇషాన్ సింగ్,యువజన కాంగ్రెస్ నాయకుడు మాదారం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో యువకులు, కార్యకర్తలు హాజరై కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళనను విజయవంతం చేశారు.ఈ మహాధర్నా తెలంగాణ రాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశంగా మారింది.

## మహిళా బిల్లుపై నిరసనలకు పిలుపు

### బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు గృహనిర్బంధం

హైదరాబాద్: తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడించేందుకు పిలుపునివ్వడంతో శనివారం ఉదయాన్నే రాంచందర్ రావు ఇంటికి వెళ్లిన పోలీసులు గృహ నిర్బంధం చేశారు. లోక్ సభలో శుక్రవారం మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ అడ్డుకుందంటూ రేవంత్ ఇంటి ముట్టడికి బీజేపీ సిద్ధమైంది. దీంతో పోలీసులు రంగంలోకి దిగారు. మరోవైపు పోలీసులు తనను నిర్బంధించడంపై ఆయన ఆగ్రహించారు. నారీ శక్తికి ద్రోహం చేసిన కాంగ్రెస్‌ను వదిలిపెట్టేది లేదని రాంచందర్ రావు హెచ్చరించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు మాట్లాడారు. కాంగ్రెస్ వైఖరికి నిరసనగా ఈరోజు దేశ వ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చామన్నారు. పోలీసులు తనను హౌస్ అరెస్ట్ చేశారని, అయినా తమ పార్టీ శ్రేణులు, నాయకులు రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తారని హెచ్చరించారు. దేశంలో ఇంకా రాచరిక పాలన కావాలని కాంగ్రెస్ భావిస్తోందని మండిపడ్డారు. ఒక్క ముస్లిం సమాజానికి మేలు చేసేందుకు ఈ డ్రామా ఆడుతున్నారని ఆరోపించారు. దేశ ప్రజలు, తెలంగాణ సమాజం కాంగ్రెస్ పార్టీకి తగిన విధంగా బుద్ధి



# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సర్పంచ్ అంతారం పోష గౌడ్

## సర్పంచ్ సొంత నిధులతో దేవాలయ స్లాబ్ ఏర్పాటు

**మెదక్ జిల్లా వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 18 జిల్లా రిపోర్టర్ (బి.మహేందర్):** మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలోని రొయ్యపల్లి గ్రామంలో ప్రజల విశ్వాసానికి తగ్గట్టుగా గ్రామ సర్పంచ్ అంతారం పోష గౌడ్ తన మాటను నిలబెట్టుకున్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్‌గా పోటీ చేసి విజయం సాధించిన ఆయన,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చారు.ఎన్నికల ప్రచారం సందర్భంగా రొయ్యపల్లి గ్రామంలోని ఆంజనేయ స్వామి గుడికి స్లాబ్ ఏర్పాటు చేయాలని, అది కూడా తన సొంత నిధులతోనే చేస్తానని గ్రామస్తులకు మాట ఇచ్చిన పోష గౌడ్, ఆ హామీని అమలు చేశారు.దేవుని కృపతో భారీ మెజారిటీతో గెలిచిన అనంతరం, తన వాగ్దానాన్ని మరవకుండా గ్రామస్తుల సమక్షంలో గుడికి స్లాబ్ ఏర్పాటు కార్యక్రమాన్ని పూర్తి చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ అంతారం పోష గౌడ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధి కోసం మరిన్ని పనులు చేపట్టి, ప్రజల అంచనాలకు తగిన విధంగా సేవలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొని సర్పంచ్‌కు అభినందనలు తెలిపారు. ఆయన ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం గ్రామ ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంచిందని పేర్కొన్నారు.

# విగ్నేశ్వర ఆలయ నిర్మాణానికి రూ.1,50,000 విరాళం

### సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి

### కృతజ్ఞతలు తెలిపిన జిన్నారం మున్సిపల్ కౌన్సిలర్ ప్రభాకర్ రెడ్డి



**గుమ్మడిదల మున్సిపల్ వజ్రభారతి న్యూస్ ఏప్రిల్18 రాష్ట్ర బ్యూరో (డా.ఏర్పుల శ్రీనివాస్):** జిన్నారం పురపాలక సంఘం పరిధిలోని సోలక్‌పల్లి గ్రామంలో నిర్మిస్తున్న శ్రీశ్రీ విగ్నేశ్వర ఆలయ నిర్మాణానికి సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి రూ1,50,000 విరాళం అందజేశారు. శనివారం ఆలయ కమిటీ సభ్యులకు నగదు అందజేశారు. దైవాలయ నిర్మాణం పుణ్యకార్యంగా భావించి భక్తి భావంతో ఈ విరాళం అందజేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో విగ్నేశ్వర స్వామి ఆలయం నిర్మాణం ద్వారా భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ప్రభాకర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, శాంతవర్మరెడ్డి,కృష్ణ గౌడ్,దాసరినరేందర్ రెడ్డి, కురుమ శేఖర్,వై.శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# విద్యార్థులతో కలిసి సందడి చేసిన మున్సిపల్ కౌన్సిలర్ దృశ్యం

### అంగన్వాడి వారోత్సవాలు చిన్నారుల భవిష్యత్తుకు బాటలు

### 10వ వార్డు కౌన్సిలర్ గౌసియా హుస్సేన్



**గుమ్మడిదల మున్సిపల్ వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 18 రాష్ట్ర బ్యూరో (డా.ఏర్పుల శ్రీనివాస్):**అంగన్వాడి వారోత్సవాల సందర్భంగా వీరన్న గూడెం 10 వ వార్డులో శనివారం నిర్వహించిన కార్యక్రమాలు ఉత్సాహంగా, సందడిగా సాగాయి. చిన్నారుల ఆరోగ్యం, విద్య, పోషకాహారం అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ అంగన్వాడి కేంద్రంలో వివిధ అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.ఈ కార్యక్రమానికి 10వ వార్డు కౌన్సిలర్ గౌసియా హుస్సేన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రాలు చిన్నారుల సమగ్ర అభివృద్ధికి పునాది వేస్తాయని తెలిపారు. బాలల ఆరోగ్యం, పోషకాహారం, ప్రాథమిక విద్య విషయంలో తల్లిదండ్రులు కూడా చైతన్యంతో ఉండాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా చిన్నారులతో పాటలు, ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారికి బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. అలాగే గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పోషకాహారం ప్రాధాన్యతపై వివరించారు.చిన్నారుల ఆరోగ్యం, విద్యపై అవగాహన కార్యక్రమాలు తల్లిదండ్రులకు పోషకాహారం ప్రాధాన్యతపై సూచనలు సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేసిన చిన్నారులు కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ శివరాణి, మురళి సర్, కరుణాకర్, గిరి, గణేష్, నాగరాజు, నోటి గణేష్, ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

# గృహ అవసరాలకు వినియోగించే వంటగ్యాస్ అక్రమ నిలువలపై కొరడా

- రాష్ట్ర విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ సివిల్ సప్లైస్ అధికారి
- సాహితీ గ్యాస్ ఏజెన్సీపై ప్రత్యేక తనిఖీలు
- సాహితీ గ్యాస్ ఏజెన్సీ, నర్సాపూర్ పై కేసు నమోదు
- ప్రజలకు ఇబ్బందులు కలగకుండా గ్యాస్ సరఫరాపై పటిష్ట చర్యలు
- జిల్లా పౌరసరఫరాధికారి నిత్యానంద్



**మెదక్ జిల్లా వజ్రభారతి న్యూస్ ఏప్రిల్18 రాష్ట్ర బ్యూరో (డా.ఏర్పుల శ్రీనివాస్):** మెదక్ జిల్లా పరిధిలో శనివారం రాష్ట్ర విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ సివిల్ సప్లైస్ అధికారుల ఆకస్మిక తనిఖీలలో భాగంగా నర్సాపూర్ పట్టణంలోని సాహితీ గ్యాస్ ఏజెన్సీపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగిందని జిల్లా పౌర సరఫరాల అధికారి నిత్యానంద్ తెలిపారు.తనిఖీల సందర్భంగా గ్యాస్ ఏజెన్సీ ద్వారా ప్రజలకు సరఫరా చేయవలసిన గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లను ఏజెన్సీ గోదాం నుండి సరఫరా చేయకుండా,ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచి అనధికారికంగా విక్రయిస్తున్నట్లు గుర్తించబడిందని .ఇది నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించబడిన అక్రమ చర్యగా పరిగణలోకి తీసుకున్నామని తెలిపారు.ఈ వ్యవహారంపై సివిల్ సప్లైస్ మరియు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు సంబంధిత సాహితీ గ్యాస్ ఏజెన్సీ, నర్సాపూర్ పై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.ఇలాంటి అక్రమ నిల్వలు, అనధికారిక విక్రయాలు మరెక్కడైనా జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేపడతాము ఎవరైనా గ్యాస్ సిలిండర్లను ఇళ్లలో నిల్వ ఉంచి అక్రమంగా విక్రయించినట్లయితే తప్పనిసరిగా కేసులు నమోదు చేసి,కఠిన శిక్షలు అమలు చేసి,అవసరమైతే లైసెన్స్ రద్దు చేసే చర్యలు తీసుకుంటాము.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, గ్యాస్ సరఫరా వ్యవస్థలో అంతరాయం లేకుండా ఉండేందుకు సదరు సాహితీ గ్యాస్ ఏజెన్సీ నిర్వహణను తాత్కాలికంగా ద్వారకా గ్యాస్ ఏజెన్సీ, నర్సాపూర్కు కస్టడీగా అప్పగించడం జరిగిందని తెలిపారు.

# రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలి







### మెదక్ ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

**కౌడిపల్లి మండలం వజ్రభారతి న్యూస్ ఏప్రిల్18 జిల్లా రిపోర్టర్ (బి.మహేందర్):** కౌడిపల్లి మండల పరిధిలోని రైలాపూర్ గ్రామంలో శనివారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ సర్పంచ్ కుర్మ స్వప్న షేకులు అధ్యక్షతన,స్థానిక ఎస్సై అమర్ నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చిన్నపాటి నిర్లక్ష్యమే ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తుందని, రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబాలు ఆర్థికంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటాయని అన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం,ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా సురక్షితంగా ఉండవచ్చని సూచించారు.మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు హెచ్చరించిన ఎస్పీ,ప్రమాదం జరిగినప్పుడు వెంటనే స్పందించి 108కు సమాచారం అందించాలని కోరారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించిన వారికి ప్రభుత్వం తరపున రూ.25 వేల నగదు ప్రోత్సాహకం అందజేస్తామని తెలిపారు.కార్యక్రమానికి ముందు రైలాపూర్ గేటు నుంచి గ్రామస్తులు,యువకులతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. అనంతరం ఎల్ఈడి టీవీ ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణపై వీడియో ప్రదర్శించారు.ప్రాథమిక పాఠశాలలో ఎస్పీ శ్రీనివాసరావు మొక్కలు నాటారునర్సాపూర్ సీఐ జాన్ రెడ్డి, తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ మాట్లాడుతూ కౌడిపల్లి మండలంలో జాతీయ రహదారి ఉండటంతో ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, ప్రమాద ప్రదేశాల్లో సేఫ్టీ బోలార్డ్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2024తో పోలిస్తే 2025లో రోడ్డు ప్రమాద మరణాలు 61 తగ్గినట్లు వెల్లడించారు.డి డబ్ల్యు ఓ హేమ భార్గవి మాట్లాడుతూ నిర్లక్ష్యం మద్యం సేవించి నడపడం డ్రైవింగ్ లో పోటీ తత్వంతోనే ప్రమాదాల సంఖ్య పెరుగుతుందని అన్నారు నిబంధనలను పాటిస్తే ఎలాంటి ప్రమాదాలు జరగవు అని అన్నారు అనంతరం అతిధులను పంచాయతీ పాలకవర్గం గ్రామ పెద్దలు యువజన సంఘాల నాయకులు శాలువాలతో సత్కరించారు గ్రామ శివారు వరకు డివైడర్ ఏర్పాటు చేయాలని ఎస్పీ శ్రీనివాసరావుకు మెమోరాండం అందజేశారుఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్,తాసిల్దార్ కృష్ణ, ఏపీఎం సంగీత, ఉపసర్పంచ్ సంతోష్, పోలీసు అధికారులు, గ్రామస్తులు యువకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

### బడిడు పిల్లలు బడిలోనే ఉండాలి

### మెదక్ జిల్లా విద్యాధికారిణి విజయ




**మెదక్ జిల్లా వజ్రభారతి న్యూస్ ఏప్రిల్18 జిల్లా రిపోర్టర్ (బి.మహేందర్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులకార్యక్రమంలో భాగంగా తేదీ 18 ఏప్రిల్ 2026 శనివారం రోజున హవేలీ ఘనపూర్ మండల పరిధి లోని....జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూచన్ పల్లి యందు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈకార్యక్రమానికిముఖ్యఅ తిథిగా మెదక్ జిల్లా విద్యాధికారిణి విజయ హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మెదక్ జిల్లా విద్యాధికారిని విజయ మాట్లాడుతూ

**బడీడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని**

ప్రభుత్వ పాఠశాలలో ఇప్పుడు సకల వసతులు ఉన్నాయని,పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య ప్రభుత్వ బడిలో లభిస్తుందని,ఇది గ్రామీణ విద్యార్థులకు మంచి అవకాశం అని విద్య యొక్క ప్రాముఖ్యతను తల్లిదండ్రులకు తెలియజేశారు.ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి విద్యార్థుల తల్లిదండ్రులు, యువత గ్రామ పెద్దలు అందరూ సహకరించాలని మన గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలోనే మన విద్యార్థులను చదివించాలని ఆమె గ్రామస్తుల ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో హవేలీ ఘనపూర్ మండల విద్యాధికారి నాచారం మధుమోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఇప్పుడు అన్ని వసతులు ఉన్నాయని వచ్చే విద్యా సంవత్సరం నాటికి మండలంలో ఉన్న ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రభుత్వము కల్పించిన ప్రతి సౌకర్యాన్ని విద్యార్థులు వినియోగించుకొని ఉన్నత స్థాయికి ఎదిగి జిల్లాకు మంచి పేరు తేవాలని కోరారు,చాలామంది గ్రామీణ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసిస్తున్నారని వారికి సులభముగా చదువుకోడానికి ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో గ్రంథాలయాలు,సైన్స్ ల్యాబులు ,కరాటే ,యోగా సందర్శన ప్రదేశాలకు తీసుకపోవడం ముఖ్యమైనటువంటి విషయాల పైన ప్రత్యేకమైన కోచింగ్ కూడా ఇవ్వడం జరుగుతుందని,

**ఇవన్నీ అవకాశాలు సద్వినియోగం చేసుకొని**

గ్రామీణ విద్యార్థులు మంచి ఉన్నత శిఖరాలను అధిరోహించి ప్రభుత్వ పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆయన అన్నారు.అనంతరం విద్యార్థులచే గ్రామంలో ర్యాలీ నిర్వహించి, బడిబాటకు సంబంధించిన కరపత్రంను విడుదల చేశారు.

# తెలుగు రాష్ట్రాల నేతలకు కేంద్రమంత్రి అల్పాహార విందు

### హాజరైన సిఎం రేవంత్ సహా పలువురు నేతలు

న్యూఢిల్లీ: తెలుగు రాష్ట్రాల నేతలకు ఆంధ్ర నుంచి కేంద్రమంత్రిగా ఉన్న భూపతిరాజు శ్రీనివాస వర్మ ఆతిథ్యం ఇచ్చారు. శనివారం ఉదయం తెలుగు రాష్ట్రాల నేతలకు కేంద్ర మంత్రి అల్పాహార విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ అల్పాహార విందులో ఎటువంటి రాజకీయ కోణం లేదని స్పష్టం చేశారు. డిసెంబర్ 9 నాటికి హైదరాబాద్ క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉండాలని ఈవీ బస్సులు ఇవ్వాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారని తెలిపారు. ఎలక్ట్రిక్ బస్సుల కేటాయింపులు చేశామని.. త్వరలో అందజేస్తామని చెప్పారు. మహిళా రిజర్వేషన్ 2029 నుంచి అమలు చేసేందుకు ఒక ప్రయత్నం చేశామని.. కానీ విపక్షాలు వ్యతిరేకించాయన్నారు. 2029 నుంచే మహిళా రిజర్వేషన్ అమలు కావాలని ఆశిద్దామని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ వెల్లడించారు. అల్పాహార విందుకు కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, కుమారస్వామి, పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ ఎంపీలు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ బీజేపీ ఎంపీ లక్ష్మణ్ హాజరయ్యారు. ఏపీ మంత్రి పయ్యావుల కేశవ్, ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు కూడా ఈ విందులో పాల్గొన్నారు.



## సి బెళగల్లో అగ్నికి ఆహుతైన మొక్కజొన్న పంట

**నష్టపోయిన అల్వాల గ్రామానికి చెందిన రైతు కురువ పరమేశ్ ప్రభుత్వమే ఆదుకోవాలని.**

**సి బెళగల్ మండలం, ఏప్రిల్ 18,వజ్రభారతి ( కర్నూల్ జిల్లా ఇంచార్జి పద్మావతి ) :** సి.బెళగల్ మండలం, గొల్లలదొడ్డి గ్రామ శివారులో జరిగిన అగ్ని ప్రమాదంలో నాలుగు ఎకరాల మొక్కజొన్న పంట పూర్తిగా బూడిదైంది. గోనెగండ్ల మండలం అల్వాల గ్రామానికి చెందిన రైతు కురువ పరమేశ్ ఈ పంటను సాగు చేశారు. ఎంతో కష్టపడి పండించిన పంట, చేతికి వచ్చే తరుణంలో కళ్లముందే అగ్నికి ఆహుతి కావడంతో రైతు తీవ్ర ఆవేదనతో కన్నీరు మున్నీరయ్యారు. పెట్టుబడి కూడా దక్కని పరిస్థితి ఏర్పడిందన్నారు.నష్టపోయిన రైతుని ప్రభుత్వం ఆదుకోవాలి గ్రామస్థులు కోరారు.

## 'ఆపరేషన్ సేఫ్ స్కూల్'... సజ్జనార్ ఆధ్వర్యంలో 558 దుకాణాలపై దాడులు

**పాఠశాలల సమీపంలో పొగాకు, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోలీసుల స్పెషల్ డ్రైవ్**

**5 వేల మంది సిబ్బందితో ఏకకాలంలో సోదాలు**

**క్షేత్రస్థాయిలో పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్ సజ్జనర్**



విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును చిదిమేస్తున్న డ్రగ్స్ మహమ్మారిని అంతమొందించడమే లక్ష్యంగా హైదరాబాద్ సిటీ పోలీస్ విభాగం శనివారం నగరవ్యాప్తంగా 'ఆపరేషన్ సేఫ్ స్కూల్' పేరుతో భారీ స్పెషల్ డ్రైవ్ నిర్వహించింది. విద్యాసంస్థల పరిసరాలను వ్యసనరహితంగా తీర్చిదిద్ది, చిన్నారులు పెడదోవ పట్టకుండా చూడాలనే సంకల్పంతో ఈ ప్రత్యేక సోదాలు చేపట్టింది. శాస్త్రీయ అధ్యయనాల ప్రకారం, పొగాకులోని నికోటిన్‌కు అలవాటుపడటమనేది మాదకద్రవ్యాల ఊబిలోకి వెళ్లేందుకు మొదటి మెట్టుగా మారుతోంది. విద్యాసంస్థల సమీపంలో లభించే పొగాకు ఉత్పత్తుల వల్ల విద్యార్థులు క్రమంగా ఆల్కహాల్, డ్రగ్స్ వంటి వ్యసనాలకు బానిసలయ్యే ప్రమాదం ఉంది. ఈ అలవాట్లు చివరకు వారిని చిన్నపాటి నేరాల నుంచి తీవ్రమైన నేరాల వైపు పురికొల్పి, వారి బంగారు భవిష్యత్తును అంధకారం చేస్తున్నాయి. ఈ విషవలయాన్ని ప్రాథమిక దశలోనే తుంచివేసేందుకు పోలీసులు ఈ కఠిన చర్యలకు ఉపక్రమించారు. సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టం (సీవోటీపీఏ) 2003 సెక్షన్ 6(బీ) ప్రకారం విద్యాసంస్థలకు 100 గజాల లోపు పొగాకు విక్రయాలు పూర్తిగా నిషిద్ధం. అలాగే, మైనర్లకు పొగాకు ఉత్పత్తులను విక్రయించడం జువైనల్ జస్టిస్ యాక్ట్ సెక్షన్ 77 ప్రకారం శిక్షార్హమైన నేరం. ఈ చట్టాల అమలును పక్కాగా పర్యవేక్షిస్తూ, నిబంధనలు ఉల్లంఘించిన దుకాణాలపై పోలీసులు ఏకకాలంలో దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు. హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ నేతృత్వంలో శనివారం సుమారు 5 వేలమంది సిబ్బంది విద్యాసంస్థల సమీపంలో పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తున్న 558 దుకాణాల్లో ఏకకాలంలో సోదాలు చేపట్టారు. ఈ డ్రైవ్ లో టాస్క్‌ఫోర్స్, స్పెషల్ టీమ్స్, హెచ్‌న్యూ, రిజర్వ్, లా అండ్ ఆర్డర్ పోలీసులు పాల్గొన్నారు. సీపీ సజ్జనర్ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి ఆపరేషన్‌ను పర్యవేక్షించారు. చిరాగ్ అలీ లేన్, రెడ్ హిల్స్, మెహదీపట్నం, మల్లెపల్లి ప్రియా టాకీస్ జంక్షన్, గోశామహల్ వంటి రద్దీ ప్రాంతాల్లోని విద్యాసంస్థల సమీపంలో ఉన్న దుకాణాలను ఆయన స్వయంగా తనిఖీ చేశారు. నిబంధనలు అతిక్రమించి విద్యాసంస్థల సమీపంలో సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్న నిర్వాహకులపై చట్టప్రకారం కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. గోషామహల్‌లోని ఎంజే బ్రిడ్జి వద్ద సజ్జనార్ మీడియాతో మాట్లాడుతూ, మైనర్లకు పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తూ వారి భవిష్యత్తుతో ఆడుకునే వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అందిన ఫిర్యాదుల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో చేపట్టిన డెకాయ్ ఆపరేషన్‌లో పలు దుకాణదారులు నిబంధనలను బేఖాతరు చేస్తూ చిన్నపిల్లలకు పొగాకు ఉత్పత్తులను అమ్ముతున్నట్లు ఆధారాలతో సహా తేలిందని వివరించారు. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలల సమీపంలో ఇలాంటి విక్రయాలకు పాల్పడే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ తరహా నేరాలు పునరావృతం కాకుండా క్షేత్రస్థాయిలో నిరంతర నిఘా ఉంచేందుకు వీలుగా 'హెచ్‌న్యూ' విభాగంలో ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తున్నట్లు ప్రకటించారు.








## డా. హిప్నో కమలాకర్ స్మారకార్థం

# స్కాలర్‌షిప్‌ల ప్రదానం

**రాజమహేంద్రవరం,వజ్ర భారతి ప్రతినిధి, ఏప్రిల్ 18.:** ప్రముఖ హేతువాది, మానవతావాది, సైకాలజీ ప్రచారకుడు డా. హిప్నో కమలాకర్ స్మారకార్థంగా శనివారం ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇద్దరు సైకాలజీ విద్యార్థినులకు రూ.20,000 స్కాలర్‌షిప్‌లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఉదయగిరి మాధవి, మసాడా శ్రీదేవికి ఈ స్కాలర్‌షిప్‌లను అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. హిప్నో పద్మా కమలాకర్ జాతీయ అధ్యక్షులు, ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఇండియా హాజరై, గౌరవ అతిథులుగా డా. పి. విజయ నిర్మల (ప్రిన్సిపాల్), డా. సి.హెచ్.ఎన్.వి. భవాని (హెచ్ ఓ డి, సైకాలజీ విభాగం), సైకాలజిస్ట్ లు డా.వి.జనార్ధనం, డా. పి.రమేష్ కుమార్, డా.శ్రీనివాస్, డా.లలిత, కె.రాజేష్, ఎంటర్ ప్రెన్యుయర్ మాలిని విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేశారు. అనంతరం సుమారు 70 మంది సైకాలజిస్టులను ఉద్దేశించి నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో, సైకాలజిస్టులకు లాలిపాప్‌లు పంపిణీ చేయడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా డా. హిప్నో పద్మా కమలాకర్ మాట్లాడుతూ, "సైకాలజిస్టులు పిల్లల లాంటి కుతూహలం, సరళతతో ఆలోచిస్తేనే మానసిక సమస్యలను సులభంగా గుర్తించి పరిష్కరించగలరు" అని పేర్కొన్నారు. మనిషి మనసును



అర్థం చేసుకోవాలంటే... మనలోని పిల్లవాడి మనసును మేల్కొలపాలన్నారు. పిల్లలలో ఉండే నిర్దోషితనం, ప్రశ్నించే స్వభావం, ప్రస్తుత క్షణంలో జీవించే లక్షణాలు సైకాలజిస్టులకు అవసరమన్నారు. సమస్యలను క్లిష్టంగా కాకుండా సులభంగా అర్థం చేసుకోవడం ద్వారా సమర్థవంతమైన పరిష్కారాలు అందించవచ్చని వివరించారు. కార్యక్రమంలో మాట్లాడుతూ, డా. హిప్నో కమలాకర్ ఆలోచనా విధానం సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. స్టేజ్ హిప్నాటిస్ట్‌గా దేశవ్యాప్తంగా సామాజిక సమానత్వం కోసం, చైతన్యం తెచ్చేలా ప్రోగ్రామ్స్ చేసిన " ఫైటర్", 100 పుస్తకాలు రాసిన "రైటర్" అయినా గొప్ప మానవతా వాది అన్నారు. వికాశవంతమైన వ్యక్తిత్వం, ప్రణాళికబద్ధమైన నడవడిక, సాధించి చూపగలనన్న పట్టుదల గల వ్యక్తి అని అన్నారు.తాను వృత్తినే ఇంటి పేరుగా మార్చుకుని దేశవ్యాప్తంగా హిప్నాటిజం ప్రదర్శనలు చేసి మనిషిలో వున్న శక్తి, సామర్థ్యాలను నిరూపించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. మూఢనమ్మకాల నిర్మూలనకు కృషి చేసిన మహనీయుడిగా స్మరించుకున్నారు. ఆయన రచనలు విశ్వవిద్యాలయానికి అందజేశారు. కార్యక్రమంలో సైకాలజిస్టులు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భవిష్యత్తులో కూడా ఈ తరహా స్కాలర్‌షిప్‌లు కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు.

# గుంతల మయంగా అధ్వానంగా మారిన కానుకుంట గుమ్మడిదల రోడ్డు దృశ్యం



**ఇది రోడ్డు కాదు... ప్రాణాల బలి పీఠం!**

**గుమ్మడిదల--కానుకుంట మార్గంపై పట్టించుకోని ప్రజా ప్రతినిధులు**

**ప్రజా ప్రతినిధుల అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రయాణికుల ఆగ్రహం**



**గుమ్మడిదల వజ్ర భారతి న్యూస్ ఏప్రిల్ 18 రాష్ట్ర బ్యూరో (డా.ఏర్పుల శ్రీనివాస్):** గుమ్మడిదల మండలంలోని కానుకుంట రహదారి పరిస్థితి ఇప్పుడు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న దుస్థితికి చేరుకుంది.ఏళ్ల తరబడి"ఎక్కడ వేసిన గొంగడి అక్కడే"అన్నట్టుగా ఈ రోడ్డు గుంతలతో నిండిపోయి, కంకర తేలిపోవడంతో ప్రమాదాలకే ఆహ్వానం పలుకుతోంది.ప్రతిరోజూ వేలాది మంది రైతులు, విద్యార్థులు, కార్మికులు ఈ రహదారిపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. కానీ వారి ప్రాణాలకు ఎలాంటి విలువ ఇవ్వకుండా అధికారులు, నాయకులు పూర్తిగా కళ్లుమూసుకున్నారు. చిన్న వర్షం పడినా రోడ్డు గుంతలు నీటితో నిండిపడి "మరణపు బోన్లు"గా మారుతున్నాయి. నియోజకవర్గంలో, మండలంలో మున్సిపాలిటీలో పెద్ద నాయకులమని గొప్పలు చెప్పుకునే వారు ఉన్నా... ప్రజల సమస్యలపై మాత్రం నోరు మెదపడం లేదు. నిత్యం ఆ నాయకులు కూడా ఈ దారి గుండానే ప్రయాణిస్తున్న ఏమాత్రం ఉలుకు లేదు పలుకు లేదు గతంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్వంత నిధులతో చేసిన మరమ్మత్తులు కొంతమేరకు ఉపశమనం కలిగిన మళ్లీ ఎద స్థితికి చేరింది. ఈ రోడ్డు విషయమై నిత్యం ప్రయాణం చేసే అనంతారం, కానుకుంట, రామ్ రెడ్డి బావి, వీరారెడ్డి పల్లి, నాగిరెడ్డిగూడెం గ్రామాల ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. "ఎన్నికలప్పుడు ఓట్లు అడిగే నాయకులు... ఇప్పుడు ప్రాణాల మీద పడిన సమస్యలు కనిపించవా?" అంటూ మండిపడుతున్నారు.ఇప్పటికైనా స్పందించకపోతే... ప్రజల ఆగ్రహం ఓట్ల రూపంలో కాదు, పోరాటాల రూపంలో బయటపడుతుంది. గుమ్మడిదల--కానుకుంట రోడ్డు ఇక పరీక్ష కాదు... నాయకుల బాధ్యతకు నిదర్శనం అని అన్నారు. ఇప్పటికైనా నాయకులు అధికారులు పట్టించుకోని తారు రోడ్డు వేయాలని కోరుచున్నారు.జ



## మీ స్థాయికి దిగజారలేను: ప్రకాశ్ రాజ్‌కు నాగబాబు కౌంటర్

**పవన్ కల్యాణ్‌పై ప్రకాశ్ రాజ్ చేసిన వ్యాఖ్యలకు గట్టిగా బదులిచ్చిన నాగబాబు**

**తల్లి అంత్యక్రియల్లో ఆమె నమ్మకాన్ని గౌరవించారని గుర్తు చేసిన వైనం**

**నాస్తికత్వం అంటే హేతుబద్ధమైన ఆలోచన కానీ, విశ్వాసాలను గేలిచేయడం కాదని స్పష్టీకరణ**

**హిందూమతం నాస్తికత్వాన్ని కూడా గౌరవిస్తుందని నాగబాబు వ్యాఖ్య**

**మీతో వాదనకు దిగడం అంటే స్థాయిని తగ్గించుకోవడమేనని ఘాటుగా స్పందించిన నాగబాబు**

ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్‌పై జనసేన ఎమ్మెల్సీ, మెగా బ్రదర్ నాగబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను ఉద్దేశించి ప్రకాశ్ రాజ్ చేసిన వ్యాఖ్యలకు నాగబాబు ఘాటుగా బదులిచ్చారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా సుదీర్ఘమైన, సూటి వ్యాఖ్యలు చేశారు."మిమ్మల్ని మీరు క్రిస్టియన్ నాస్తికులు అని చెప్పుకుంటారు. మీ తల్లి అంత్యక్రియల సమయంలో ఆమె నమ్మకాన్ని గౌరవించారు. ఒక కొడుకుగా మీ బాధ్యతను మేం గౌరవిస్తున్నాం. అదే స్ఫూర్తితో కోట్లాది మంది నమ్మకాలను కూడా మీరు గౌరవించాలి" అని నాగబాబు హితవు పలికారు. నాస్తికత్వం అంటే దేవుళ్లను, విశ్వాసాలను గేలిచేయడం కాదని, అదొక హేతుబద్ధమైన ఆలోచనా విధానమని స్పష్టం చేశారు."నాస్తిక తత్వాన్ని సైతం స్వీకరించే ఏకైక మతం హిందూమతం. అలాంటి గొప్ప సంప్రదాయాన్ని తోసిపుచ్చడం హేతుబద్ధం కాదు, అది అగౌరవపరచడమే అవుతుంది. ఇవే మాటలు మీరు వేరే దేశాల్లో అని ఉంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వచ్చేది" అని నాగబాబు అన్నారు."ఇది మీపై నా సూటి వ్యాఖ్య. భవిష్యత్తులో మీలాంటి గౌరవం మరిచి ప్రవర్తించే వారితో నేను వాదనలకు దిగను" అని తేల్చి చెప్పారు. లోక్ సభలో మహిళా రిజర్వేషన్ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయిన నేపథ్యంలో, ప్రధాని మోదీ మెప్పు పొందేందుకు ప్రజలకు అబద్ధాలు చెప్పడం మానుకోవాలని పవన్ కల్యాణ్ ను ఉద్దేశించి ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యల నేపథ్యంలోనే నాగబాబు ఈ మేరకు స్పందించారు.



# మహిళా సాధికారతలో ఏపీ ముందుంది







**నిడదవోలు, వజ్రభారతి, ఏప్రిల్ 18:** కాంగ్రెస్ నేతృత్వంలోని మిత్రపక్షాలు సహకరిస్తే మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందేదని, కానీ ప్రతిసారీ మహిళలను మోసం చేయడం కాంగ్రెస్ పార్టీకు అలవాటుగా మారిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మహిళలకు వ్యతిరేకంగా పనిచేసే పార్టీలు ఎన్నటికీ మనుగడ సాగించలేవని, మహిళలకు 33 % రిజర్వేషన్లు అమలయ్యే వరకూ పోరాడతామని స్పష్టం చేశారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో నిర్వహించిన స్వర్ణాంధ్రహో- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."ఆడబిడ్డలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కేంద్రం బిల్లు పెడితే కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్షాలు అడ్డుకున్నాయి. రిజర్వేషన్లు సాధించే వరకూ ఆడబిడ్డలకు అండగా ఉంటాం. కాంగ్రెస్ సహా దాని మిత్రపక్షాలు మహిళ బిల్లును ఎందుకు అడ్డుకున్నారో సమాధానం చెప్పాలి. 1996లో దేవెగౌడ ప్రధానిగా ఉన్నప్పుడు... నేను యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్ గా ఉన్నాను. ఆనాడు బిల్లు పెట్టేందుకు కాంగ్రెస్ సపోర్టు చేసేందుకు ఒప్పుకోకపోవడంతో విత్ డ్రా చేసుకోవాల్సి వచ్చింది. ఆ తర్వాత ప్రధానిగా వాజ్ పేయి హయాంలో నాలుగు సార్లు బిల్లు తెచ్చారు. ప్రతిసారీ బిల్లు పాస్ కాకుండా కాంగ్రెస్ అడ్డుకుంది. 2010లో యూపీఏ అధికారంలో ఉండగా మహిళా బిల్లు రాజ్యసభలో ఆమోదించారు. దాన్ని బీజేపీ కూడా సమర్థించింది. కానీ లోక్ సభకు బిల్లు తీసుకురాకుండా మహిళలకు కాంగ్రెస్ ద్రోహం చేసింది. ప్రధాని మోదీ 2023లో మహిళ రిజర్వేషన్ బిల్లును తీసుకొస్తే అందరూ సహకరించారు. దేశంలోని మహిళలకు సముచిత గౌరవం ఇవ్వాలని ప్రధాని మోదీ పట్టుదలతో బిల్లు తీసుకొస్తే మద్దతు ఇవ్వకుండా అడ్డుకోవడం ఎంతవరకూ సమంజసం? చిన్న రాష్ట్రాలు, దక్షణాది రాష్ట్రాలకు డీ లిమిటేషన్ వల్ల అన్యాయం జరుగుతుందంటున్నారు. ఆ లాజిక్ ఏంటో నాకు అర్థం కావడంలేదు. ప్రస్తుతం ఉన్న సీట్ల కంటే 50 శాతం పెరుగుతాయని పార్లమెంటు సాక్షిగా హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. వాజ్ పేయి హయాంలో 1971 లెక్కల ప్రకారం ముందుకెళ్లారు. మహిళలను మోసం చేయడం కాంగ్రెస్ కు అలవాటుగా మారింది. 1996 నుంచి 2026 వరకూ 30 ఏళ్లుగా మోసం చేస్తూనే ఉన్నారు. మహిళా బిల్లు ఎప్పుడు పాస్ అవుతుందో ఆ దేవునికే తెలియాలి. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతుగా మేము 2017లోనే అసెంబ్లీలో తీర్మానం చేశాం. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు మహిళలకు చేసిన మోసంపై ప్రజా చైతన్యం తీసుకొస్తాం.. మహిళలను చట్టసభల్లో చూడాలన్నది నా ఆకాంక్ష. కాంగ్రెస్ నుంచి వచ్చిన తోక పార్టీ రాష్ట్రంలో ఉంది. వారికి మహిళల సమస్యలు పట్టవు. మహిళలను గౌరవించినప్పుడే సమాజం ముందుకు వెళుతుంది."అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

**మహిళల్ని మోసం చేయడం కాంగ్రెస్‌కు అలవాటు**

**మహిళల ఓట్లు అడిగే పార్టీలు రిజర్వేషన్ బిల్లు అడ్డుకోవడమేంటి?**

**33% రిజర్వేషన్లు అమలయ్యే దాకా పోరాడతాం**

**రాష్ట్రంలో గొడ్డలి పార్టీకి తెలిసింది కూల్చడం, నరకడమే**

**ఇక్కడ ఉన్నది 1995 సీఎం... గొడ్డలి పార్టీ ఆగడాలు సాగనివ్వను**

**జూన్ నాటికి పట్టణాల్లో 100% చెత్త క్లియర్**

**స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు**

**నిడదవోలు నియోజకవర్గ అభివృద్ధి నివేదికను ప్రజల ముందుంచిన సీఎం**



**మహిళల సామర్థ్యాన్ని గుర్తించి గౌరవించాం**

"మహిళలు ఎందులోనూ తక్కువ కాదు. విద్య, ఉద్యోగం, వ్యాపారం, ఇంటిని సమర్థవంతగా నిర్వహించడంలో మహిళలు ముందున్నారు. దేశంలోనే మొదటిసారిగా మహిళలకు ఎన్టీఆర్ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ప్రవేశపెట్టారు. ఆస్తిలో సమానహక్కు ఇచ్చారు. మహిళా యూనివర్సిటీ ఏర్పాటు చేశారు. ఆ తర్వాత నేను మహిళల ఆర్థిక ప్రగతి కోసం డ్వాక్రా సంఘాలు స్థాపించాను. నేడు డ్వాక్రా మహిళలు రూ. 50 వేల కోట్ల రుణాలు తీసుకుంటున్నారు. రూ. 25 వేల కోట్ల కార్పస్ ఫండ్ పొదుపు సంఘాల దగ్గరుంది. మహిళలకు ఉద్యోగాల్లో, కాలేజీల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేశాను. దీంతో వరకట్న సమస్యను పూర్తిగా రూపుమాపాం. ఐటీలో భర్త కంటే భార్యనే ఎక్కువగా సంపాదిస్తోంది. ఎన్డీఏ ప్రభుత్వంలో మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం. ప్రతి నెలా ఒకటో తేదీన 63 లక్షలమందికి పింఛన్లు ఇస్తున్నాం. ఇందుకోసం రూ. 33 వేల కోట్లు వెచ్చిస్తున్నాం. తల్లికి వందనం కింద కుటుంబంలో ఎంతమంది పిల్లలుంటే అందరికీ ఆర్థిక సాయం అందిస్తున్నాం. స్త్రీ శక్తి కింద ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నాం. ఉద్యోగస్తులు కూడా బస్సులో ఉచిత ప్రయాణం చేస్తూ ఎక్కడికైనా వెళుతున్నారు. దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం."అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

**గొడ్డలి పార్టీతో ప్రజలకు ప్రయోజనం శూన్యం**

"సుపరిపాలనే కూటమి లక్ష్యం. రాష్ట్రానికి రూ. 20 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. దీంతో 23 లక్షల ఉద్యోగాలు వస్తాయి. గత ప్రభుత్వం పోలవరం డయాఫ్రంవాల్ ను గోదావరిలో కలిపేసింది. కేంద్ర సహకారంతో గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. ఏపీ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత లభించింది. గతంలో రాజధానికి రైతులు 33 వేల ఎకరాలు ఇచ్చారు. తాజాగా 10 గ్రామాల రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకొచ్చారు. మన రాష్ట్రంలో గొడ్డలి పార్టీ ఒకటుంది. పేదలకు కడుపునిండా తిండి పెట్టడానికి వారికి మనసు రాదు. పేదలకు పట్టెడన్నం పెట్టాలనే లక్ష్యంతో మనం తెచ్చిన అన్న క్యాంటీన్లను కక్షతో మూసేశారు. ప్రజా ప్రభుత్వంలో 269 అన్న క్యాంటీన్లు పని

**చేస్తున్నాయి. పేదలకు కడుపు నిండా తిండి పెట్టలేని ప్రభుత్వాలు ఉన్నా ఒకటే...**

లేకపోయినా ఒకటే. గొడ్డలి పార్టీ వల్ల ప్రజలకు ఉపయోగం లేదు. గొడ్డలిపార్టీకి తెలిసిందల్లా విధ్వంసం, కూల్చడం, నరకడమే. రాష్ట్రంలో సీబీఎన్, పవన్ కల్యాణ్... కేంద్రంలో నరేంద్ర మోదీ ఉన్నారని వారు గుర్తుంచుకోవాలి. ఎవర్నీ వదిలిపెట్టం."అని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు.

**జూన్ నాటికి పట్టణాల్లో 100 శాతం చెత్త క్లియర్**

"రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ముందుకెళ్తోంది. నేను 4వ సారి ముఖ్యమంత్రిగా పని చేస్తున్నాను. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని 15 నెలలుగా నిర్వహిస్తున్నాం. ప్రతి నెలా 3వ శనివారం ఈ కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతున్నాను. ఈసారి జలధార-జలహారతి థీమ్ తో ముందుకొచ్చాం. గత పాలకులు రాష్ట్రాన్ని చెత్తకుప్పగా మార్చేశారు. భూమి పైనే కాదు భూమి లోపల కూడా చెత్త వేశారు. ఎక్కడ చూసిన చెత్త గుట్టలు గుట్టలుగా పేరుకుపోయింది. ఒక పద్దతి ప్రకారం పని చేస్తున్నాం. ప్రజల్లోనూ చైతన్యం రావాలి. మన ఇల్లు, మన వీధి, మన ఊరు, మన ఆఫీసు, మన స్కూళ్లు, కాలేజీలు, పబ్లిక్ ప్లేస్‌లు, బీచ్‌లు, ఆలయాలు, పార్కులు పరిశుభ్రంగా ఉండాలి. జపాన్ లో రోడ్లపై ఒక్క చిన్న పేపర్ ముక్క కూడా కనిపించదు. ఆ స్ఫూర్తి మనలోనూ రావాలి. ప్రతీ రోజూ పట్టణాల్లో 7,527 టన్నులు, గ్రామీణ ప్రాంతాల్లో 1,430 టన్నులు... మొత్తంగా 8,957 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోంది. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పట్టణాల్లో 153 లక్షల టన్నుల చెత్తకు గాను, 114 లక్షల టన్నుల చెత్త తొలగించాం. ఈ జూన్ నాటికి 100 శాతం క్లియర్ చేస్తాం. ప్రభుత్వ చర్యలతో పట్టణాల్లో ఇంటింటికీ చెత్త సేకరణ 86 శాతం నుంచి 97 శాతానికి పెరిగింది. త్వరలోనే 100 శాతం సాధించేలా ఎలక్ట్రిక్ వాహనాలు తెస్తున్నాం. రాష్ట్రంలో చెత్త ప్రాసెసింగ్ 57 శాతం నుంచి



100 శాతానికి పెంచుతాం. రూ.603 కోట్లతో 107 ఆధునిక ప్రాసెసింగ్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నాం. అక్టోబర్ నాటికి ఇవన్నీ పని చేస్తాయి. స్వచ్ఛ రథాలు, గ్రీన్ షాప్స్ ద్వారా చెత్తను ఆదాయంగా మారుస్తున్నాం. రాష్ట్రంలోని 633 స్వచ్ఛ రథాలతో రోజుకు 125 టన్నుల పొడి చెత్త సేకరిస్తున్నాం. ఇప్పటి వరకు 12,371 గ్రామాలు ఓడిఎఫ్ కి చేరుకోగా, సెప్టెంబర్‌కి అన్ని గ్రామాలను ఓడిఎఫ్ గా చేస్తాం. ప్రతి ఇంటికి మరుగుదొడ్లు ఉండాలి. ప్రతి ఒక్కరూ వంటింటి వ్యర్థాలను కిచెన్ గార్డెన్ కు ఉపయోగించుకోవాలి. తడి చెత్త, పొడి చెత్త వేరు చేయాలి. ఈ ఏడాది డిసెంబర్ నాటికి... 7.14 లక్షల కిచెన్ గార్డెన్స్, 1 లక్ష సోక్ పిట్స్, 8,000 కమ్యూనిటీ సోక్ పిట్స్, 100 కి.మీ. మ్యాజిక్ డ్రైన్స్ నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నాం. 13 నగరాలకు 71 స్వీపింగ్ యంత్రాలు సమకూర్చాం. మరో 14 యంత్రాలకు టెండర్లు పిలిచాం. 2028 నాటికి ప్రాజెక్టులు వస్తున్నాయి. రాష్ట్రంలో ప్రస్తుతం 31.33 శాతంగా ఉన్న గ్రీన్ కవర్‌ను... 2030 నాటికి 37 శాతానికి, 2047 కల్లా 50 శాతానికి పెంచే లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. సర్క్యులర్ ఎకానమీలో ఇండస్ట్రియల్ పార్కులు తీసుకొస్తున్నాం"అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.



## నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి హామీలు

నియోజకవర్గ ప్రోగ్రెస్ రిపోర్ట్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు చదివి వినిపించారు. వివిధ శాఖల పనితీరుకు సంబంధించిన నివేదికలను వివరించారు. పనితీరు సరిగా లేని అధికారులను వివరణ అడిగారు. పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు. అధికారులకు సహకరిస్తామని, వారంతా రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఉభయ గోదావరి జిల్లాల్లో పరిశ్రమలు తక్కువగా వస్తున్నాయని, ఇక్కడ వ్యవసాయంపైన ఆధారపడే వారు ఎక్కువగా ఉండటమే అందుకు కారణమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ ప్రాంతంలో ఆక్వా కల్చర్ వల్ల రైతులకు కొంత వెసులుబాటు వచ్చింది. ఆక్వా వల్ల పొల్యూషన్ లేకుండా చర్యలు తీసుకుంటాం. కుళాయి ద్వారా ప్రతి ఇంటికి సురక్షిత నీరు అందిస్తాం. నిడదవోలు నియోజకవర్గ అభివృద్ధి నా బాధ్యత. స్థానికంగా చిన్న కాశిరేవు వంతెన పునర్నిర్మాణం చేపడతాం. ఇండోర్ స్టేడియం నిర్మించేందుకు నిధులు మంజూరు చేస్తాం. ప్రభుత్వాసుపత్రిని 100 పడకల ఆస్పత్రిగా మారుస్తాం. ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధి చేస్తాం. కంసాలిపాలెం నుంచి మాధవ వరం వరకు వంతెన నిర్మాణం, ఎర్ర కాలువ గండ్లు పూడ్చివేతతో పాటు రహదారుల నిర్మాణం, టిడ్కో ఇళ్లు పూర్తి చేసే బాధ్యత తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు రామానాయుడు, కందుల దుర్గేష్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి సహా పలువురు ఉన్నతాధికారులు, నేతలు పాల్గొన్నారు.

## రూ.16 కోట్ల ఇంజెక్షన్ తో పునర్జన్మ... చిన్నారి పునర్విక ప్రాణాలు కాపాడిన మంత్రి నారా లోకేష్

**అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారి పునర్విక**

**రూ.16 కోట్ల విలువైన ఇంజెక్షన్ ఒక్కటే మార్గం**

**ప్రజల సాయంతో రూ.10 కోట్లు, మిగిలిన మొత్తానికి లోకేష్ హామీ**

**ఇంజెక్షన్‌ను విదేశాల నుంచి తెప్పించిన మంత్రి**

**లోకేష్ సమక్షంలో చిన్నారికి జీన్ థెరపీ ఇంజెక్షన్ ఇచ్చిన వైద్యులు**

**ప్రాణం నిలిపిన లోకేష్‌కు, దాతలకు కన్నీళ్లతో**

**కృతజ్ఞతలు తెలిపిన తల్లిదండ్రులు**

లక్షల హృదయాల ప్రార్థనలు ఓవైపు, మంత్రి నారా లోకేశ్ కృషి మరోవైపు... అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారి పునర్విక ప్రాణాన్ని నిలబెట్టాయి. కొన్ని నెలలుగా 'సేవ్ పునర్విక' అంటూ సామాజిక మాధ్యమాల్లో సాగిన మానవతా ఉద్యమానికి సార్థకత లభించింది. ఆ పసిమొగ్గకు ప్రాణం నిలిచింది. అరుదైన స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ (టాహీూ టైప్-1) వ్యాధితో ప్రాణాలతో పోరాడుతున్న ఏడాది చిన్నారి పునర్వికకు మంత్రి నారా లోకేష్ రూపంలో అందిన ఆపన్నహస్తం, పునర్జన్మను ప్రసాదించింది. మాటలతో చెప్పలేని ఆవేదన నుంచి ఆనందభాష్పాలు రాల్చే క్షణాలకు ఈ కథ నిలువుటద్దం. అన్నగా అండగా నిలుస్తానని ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, రూ.16 కోట్ల విలువైన జీవన సంజీవనిని అందించి, ఆ చిట్టి చెల్లెలి చిరునవ్వును కాపాడారు లోకేష్. హైదరాబాద్‌లోని రెయిన్‌బో ఆసుపత్రిలో



మంత్రి లోకేష్ సమక్షంలోనే వైద్యులు శనివారం ఉదయం ఆ ఇంజెక్షన్ ను పునర్వికకు అందించారు. ఈ ఘట్టంతో కొన్ని నెలలుగా సాగిన "సేవ్ పునర్విక" ఉద్యమం విజయవంతంగా ఫలించింది. కర్నూలు జిల్లా వెల్దుర్తికి చెందిన జంపాల మంగళ సురేష్ కుమార్, పుష్పావతి దంపతుల కుమార్తె పునర్విక. క్షవరం వృత్తి చేసుకుని జీవనం సాగించే సురేష్ కుమార్ కుటుంబానికి, తమ కుమార్తెకు ప్రాణాంతక వ్యాధి సోకిందని తెలియడంతో మిన్ను విరిగి మీద పడ్డట్టయింది. పుట్టిన ఆరు నెలలైనా చిన్నారిలో కదలికలు లేకపోవడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు, హైదరాబాద్ రెయిన్‌బో ఆసుపత్రిని ఆశ్రయించారు. అక్కడ వైద్యులు పునర్వికకు స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ సోకినట్టు నిర్ధారించారు. ఈ వ్యాధికి అమెరికా నుంచి తెప్పించే రూ.16 కోట్ల విలువైన ఇంజెక్షన్ ఒక్కటే మార్గమని తేల్చిచెప్పారు.

Printed, Published, Edited & Owned by PAMMI YEDUKONDALU, Published From Door No. 2-2-14, 13th Ward, Komaravaram Road, TANUKU -534 211 West Godavari Dt., A.P.,
Printed at SRI SATYA OFFSET PRINTERS, Venkatrama Theater Street, TADEPALLIGUDEM - 534 102, West Godavari Dt., A.P. Editor : PAMMI YEDUKONDALU